


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 29, మార్చి 2026 16 పేజీలు


- మిథిలా ప్రాంగణంలో రాజసంగా పట్టాభిషేక మహోత్సవం
- వేదఘోషల మధ్య రామపట్టాభిషేకం
- 'కళ్యాణ రాముడు' నుంచి 'పట్టాభిరాముడు'గా దివ్య పరిణామం
- భక్తి తరంగాలతో మార్మోగిన భద్రాచలం క్షేత్రం
- రాజముద్రిక, స్వర్ణ కిరీటం ధరించిన రాముడు
- గవర్నర్ సమక్షంలో సాంప్రదాయ ఘనతకు ప్రతీకగా వేడుకలు
- పట్టు వస్త్రాలతో స్వామివారికి మహా సత్కారం
- పుష్కర జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ
- వేదపారాయణాలతో ఆధ్యాత్మిక వైభవం వెల్లివిరిసింది
- సన్నాయి మేళాలు, కోలాటాలతో కళకళలాడిన ఉత్సవం
- పల్లకి ఊరేగింపులో దర్శనమిచ్చిన పట్టాభిరాముడు
- భక్తుల హృదయాలను కట్టిపడేసిన దివ్య దర్శనం



# రారాజుగా.. రామయ్య

## రాజాధిరాజుగా వెలుగొందిన భద్రాద్రి రాముడు

**భద్రాచలం, ప్రభాతవార్త :** దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం లో నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం అపూర్వ వైభవంగా జరిగింది. మిథిలా ప్రాంగణంలో శనివారం జరిగిన ఈ మహోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచింది. దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం పొందారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల దంపతులు మహోత్సవానికి హాజరై స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం పట్టు వస్త్రాలను సమర్పించి ఆశీస్సులు పొందారు. మహోత్సవాన్ని ఆద్యంతం తిలకిస్తూ భక్తి పరవశంలో పాల్గొన్నారు.

### శాస్త్రోక్తంగా ఘనంగా పట్టాభిషేకం

పట్టాభిషేక వేడుకలు సంప్రదాయబద్ధంగా, వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. తొలుత రామాలయంలో భద్రుని మండపంలో స్వామివారి పాదుకలకు అభిషేకం చేశారు. అనంతరం పవిత్రమైన గోదావరి నది తీరంనుంచి తీర్థాలను తీసుకువచ్చి రాజలాంఛనాలతో మిథిలా ప్రాంగణానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. భాజాభజంత్రీల నాదాలు, సన్నాయి మేళాలు, భక్తుల కోలాటాలతో ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. కళ్యాణ మండపంలో విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం నిర్వహించిన అనంతరం పాదుకలు, రాజదండం, రాజ ముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణాలతో స్వామివారికి రాజలాంఛనాలు అలంకరించి పట్టాభిషేకాన్ని నిర్వహించారు. ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అధర్వణ వేద పారాయణాలతో పాటు విష్ణు పురాణం, భగవత్ పారాయణాలు జరిగాయి. పుష్కర జలాలతో మహా కుంభ తీర్థప్రోక్షణ నిర్వహించగా, అనంతరం హారతులు సమర్పించారు.

**రామనామ స్మరణతో మిన్నంటిన భక్తి జ్వాలలు**


2వ పేజీలో...








## రారాజుగా రామయ్య

### మొదటి పేజీ తరువాయి..

**రామనామ స్మరణలతో మార్మోగిన ప్రాంగణం**

మహోత్సవం సందర్భంగా మిథిలా ప్రాంగణం అంతా శ్రీరామ నామస్మరణలతో మార్మోగింది. కార్యక్రమం అనంతరం భక్తులపై పుణ్య జలాలను చల్లి ఆశీర్వదించారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కళ్యాణం, పట్టాభిషేకం వంటి ప్రధాన వేడుకలకు హాజరైన భక్తులు తీపి జ్ఞాపకాలతో వెనుదిరిగారు. మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మహబూబాద్ మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు కోరిక బలరాం నాయక్ భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్ల వెంకట్రావు జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ఐటిడిఏ పిఓ రాహుల్ దేవస్థానం ఈవో దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు

**ఆలయాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది... మంత్రులు తుమ్మల**

ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. భద్రాచలం ఆలయ అభివృద్ధి రామభక్తుల చిరకాల వాంఛ అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు రూ.351 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించినట్లు వెల్లడించారు. భద్రాచలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**గిరిజన అభివృద్ధికి గిరి మార్ట్**

అనంతరం ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గిరి మార్ట్‌ను గవర్నర్ సతీసమేతంగా ప్రారంభించారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధి, వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడం లక్ష్యంగా ఈ గిరి మార్ట్‌ను ఏర్పాటు చేశారు. అడవి ఉత్పత్తులు, సేంద్రీయ ఆహార పదార్థాలు, గిరిజన హస్తకళా వస్తువులను ఒకే వేదికపై విక్రయానికి అందుబాటులో ఉంచడం ద్వారా గిరిజనులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని అధికారులు తెలిపారు. గవర్నర్ అక్కడి ఉత్పత్తులను పరిశీలించి వాటి ప్రత్యేకతలను తెలుసుకున్నారు.

**భద్రతా ఏర్పాట్లు**

గవర్నర్ పర్యటనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించారు. మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో కృషి చేసింది.

## కాటారంలో ఉచితంగా కూరగాయల విత్తనాల పంపిణీ

కాటారం, మార్చి 28, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు మేలు చేకూర్చేలా ఉచిత కూరగాయల విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు హార్టికల్చర్ అధికారిణి మణి తెలిపారు. ఈ మేరకు శనివారం వారు మాట్లాడారు. రాబోయే సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు కాటారం మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో ఈ విత్తనాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆమె వెల్లడించారు. నూతన వంగడాలను రైతులకు చేరవేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఉచిత విత్తనాలను పొందాలనుకునే రైతులు ఈ క్రింది ధ్రువీకరణ పత్రాలను వెంట తీసుకురావాలని అధికారులు సూచించారు:వ్యవసాయ భూమి పట్టా పాసుబుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో కావాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక నిధులతో రూపొందించిన ఈ కార్యాచరణను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని డీఏవో మణి కోరారు. కేవలం రైతులకు మాత్రమే విత్తనాలు పంపిణీ చేయబడతాయని, ఆధునిక సాగు పద్ధతులతో కూరగాయల సాగు చేపట్టి అధిక లాభాలు గడించాలని ఆమె ఆకాంక్షించారు.

## సూరారంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ముగ్గు వేసే కార్యక్రమం

### సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పిలుపు

మహాదేవపూర్, మార్చి 28, ప్రభాతవార్త



మండల పరిధిలోని సూరారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఎంపికైన లబ్ధిదారుల స్థలాల్లో ముగ్గు వేసే కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల శంకరమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారుల సమక్షంలో లేఅవుట్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేకల శంకరమ్మ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకుని నిరుపేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించారని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం, నిర్దేశించిన కాలపరిమితిలోపు లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఆమె కోరారు. ఈ పథకాన్ని అర్హులైన వారు ఒక వరంగా భావించి, పారదర్శకంగా ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకుని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్ల చిన్నన్న, వార్డు సభ్యులు ఓడేటి లచ్చిరెడ్డి, చల్ల మహేశ్వర్ రెడ్డి, తూటిచెర్ల సోనీ శేఖర్, తలారి రవి సాగర్, పంచాయతీ సెక్రెటరీ అంజలి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడక ప్రతాప్ రెడ్డి మరియు ఇతర గ్రామ ప్రముఖులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం

మహాదేవపూర్, మార్చి 28, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వర గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఆరవ రోజు సజావుగా సాగాయి. వాలంటీర్లు గ్రామ పరిసరాల పరిశుభ్రతతో పాటు గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఇ. మాధవి సమస్యను పరిష్కరించడానికి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయుట గురించి స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్లను సంప్రదించగా సానుకూలంగా స్పందించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సుస్మిత, డాక్టర్ హరిణి తమ వైద్య బృందంతో ఆరోగ్య శిబిరం నిర్వహించి గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు సూచనలు అందించారు. వైద్య బృందంలో బి. కీర్తి, స్వరూప, ఫార్మసిస్ట్ పుష్పలత, వెంకటేష్ పాల్గొని రోగులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ ఆరోగ్య శిబిరం ద్వారా గ్రామ ప్రజలు తక్షణ వైద్య సేవలు పొందడంతో పాటు తమ ఆరోగ్య సమస్యలకు సరైన పరిష్కారాలు పొందగలిగారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు, సమాజ సేవలో ఎన్ఎస్ఎస్ పాత్రను మరోసారి చాటి చెప్పినందుకు గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి , ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ వాలంటీర్లను, వైద్యులను అభినందించారు.

## దేవరాంపల్లి గ్రామంలో గాలికుంటు టీకా కార్యక్రమం

కాటారం, మార్చి 28, ప్రభాతవార్త

కాటారం మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులకు, పశుపోషకులకు టీకాల ప్రాముఖ్యతను వివరించారు. రేగులగూడెం సర్పంచ్ పాగే ఆమనిసురేష్ పశువులను తరలించడానికి, రైతులకు సమాచారం అందించడానికి సహకరించారు. పశువులు త్వరగా విడవకుండా ఉండేలా చూశారు. అందరూ టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు.డాక్టర్ రమేష్ మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి పికార్నో వైరస్ వల్ల సోకే అంటువ్యాధని, తెలంగాణలో ఓ , ఏ , ఏఎస్ఐఏ 1 రకాలు ప్రధానమని తెలిపారు. మరణాలు తక్కువగా ఉన్నప్పటికీ, పాల దిగుబడి, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గుతాయని, సంకరజాతి పశువుల్లో తీవ్రత ఎక్కువగా ఉంటుందని చెప్పారు. పశువుల్లో అధిక జ్వరం (104ఎఫ్ 106ఎఫ్ ), నోరు, కాళ్ల గిట్టల మధ్య బొబ్బలు, నోటి చొంగ కారడం, పాలు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. మేత, నీరు తీసుకోక నీరసించి మరణించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పశువుల పాకలను శుభ్రంగా ఉంచడం, 4 నెలలు దాటిన దూడలు, పెద్ద పశువులకు ఏడాదికి రెండుసార్లు (ప్రతి 6 నెలలకు ఒకసారి) టీకాలు వేయించాలన్నారు. వ్యాధి సోకినవి వేరుచేసి, పుండ్లను పొటాషియం పర్మాంగనేట్‌తో శుభ్రపరచి, నోటి పుండ్లకు బోరోగ్లిసరిన్ వాడాలన్నారు. ఈ సంవత్సరం ఉచిత టీకాల కార్యక్రమంలో పశువైద్య బృందాలు ప్రతి గ్రామాన్ని సందర్శించి, 3 నెలలు దాటిన గేదె, ఆవు జాతి పశువులకు టీకాలు వేస్తారన్నారు. రైతులు టీకాలు వేయించుకొని, చెవిపోగు వేయించి, భారత్ పశుదాన్ అప్ లో నమోదు చేయాలని కోరారు. శనివారం 62 గేదెలకు, 10 గోజాతి పశువులకు టీకాలు వేసినట్లు వెల్లడించారు. పశువైద్యాధికారి డాక్టర్ జి. రమేష్, డాక్టర్ ధీరజ్, పశు వైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, సుల్తానాబేగం, పశుమిత్రలు నజీమా, గోపాలమిత్ర చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## సైనిక్ స్కూల్ ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

మహాముత్తారం, మార్చి 28, ప్రభాతవార్త



మహాముత్తారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన కట్ల శిశ్వంత్ అనే విద్యార్థి ఇటీవల విడుదలైన సైనిక్ స్కూల్ ఫలితాల్లో అద్భుతమైన సత్తా చాటాడు. మండల కేంద్రానికి చెందిన కట్ల స్వప్న రమేష్ దంపతుల కుమారుడైన శిశ్వంత్, మహాముత్తారం ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. 6వ తరగతి ప్రవేశ పరీక్షలో అసాధారణ ప్రతిభ కనబరిచి, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ సమీపంలోని నేతాజీ సైనిక్ స్కూల్‌లో సీటు సాధించాడు. ఈ విజయాన్ని హర్షిస్తూ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందనికి ఇది గురుకుల ఫలితాలు, సైనిక్ స్కూల్ ఫలితాలు నిదర్శనం అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కూడా ఈ అవకాశాన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రతి బలాన్ని చూపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అత్యంత ప్రతిభావంతుడైన శిశ్వంత్‌ను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు ఘనంగా అభినందించారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

రేగొండ మార్చి 28 ప్రభాతవార్త :

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతురాలి కుటుంబాన్ని పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ శనివారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మైస బిక్షపతి, మైస బాలయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా వారిని పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ పరామర్శించి ఓదార్చారు. మృతురాలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పరకాల మున్సిపల్ కౌన్సిలర్లు బండి శ్రీధర్, పోయాడా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పోరండ్ల వేణు, గొడుగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# యువత జీవనోపాధి పెంపొందించుకుని ఆర్థికంగా ఎదగాలి

– తేనెటీగల పెంపకంపై శిక్షణ తీసుకున్న వారికి పీవో సూచన



**భద్రాచలం, ప్రభాతవార్త :** తేనెటీగల పెంపకంపై శిక్షణ తీసుకున్న



యువతీ యువకులు మార్కెట్ సౌకర్యం కల్పించుకొని జీవనోపాధి కల్పించుకొని ఆర్థికంగా ఎదగాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ యువతి యువకులకు సూచించారు. శనివారం ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీలో హనీ బీ (తేనెటీగల) పెంపకం ఐదు రోజులపాటు నిర్వహించిన శిక్షణ ముగింపు సందర్భంగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో గిరిజనులు సేకరించే తేనెకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, దానికి అనుగుణంగా శిక్షణ తీసుకున్న యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని తేనెను సేకరించి మార్కెట్ సౌకర్యం కల్పించుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. ఐదు రోజుల తీసుకున్న శిక్షణలో శిక్షకులు అందించిన మెలకువలు ముఖ్యంగా తేనెటీగల ప్రాముఖ్యత, తేనె ఉత్పత్తి, వ్యాపారం చేసుకునే విధానం, మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకోవడం, వాట్సాప్ మరియు ఆన్లైన్ ద్వారా అమ్ముకునే విధానం, తేనెను సేకరించడానికి కాలనీలా నిర్వహణ, సీజన్కు అనుగుణంగా తీసుకునే జాగ్రత్తలు, తేనె సేకరణ విధానము, బి బాక్సులను ఎలా నిర్వహించాలో అలాగే తేనె తీగల కాలనీలను ఏ విధంగా పరిశీలించాలో క్షుణ్ణంగా తెలుసుకున్నందున వెంటనే ఆచరణలో పెట్టి తేనె తీగల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందాలని అన్నారు. అనంతరం శిక్షణ తీసుకున్న యువతీ యువకులకు శిక్షణ పూర్తయిన సర్టిఫికెట్లు మరియు హనీ బీ బాక్సులను అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ మరియు యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.




# రెండేళ్ల కుమారుడితో గోదావరి నదిలో దూకిన మహిళ

– తల్లీ,కొడుకులను కాపాడిన స్థానిక యువకులు, డిడిఆర్ఎఫ్ బృందం



**భద్రాచలం,ప్రభాతవార్త :** పాల్వంచ మంచికంటి నగర్ కు చెందిన స్వరూప అనే మహిళ కుటుంబ కలహాలతో శనివారం మధ్యాహ్నం సమయంలో తన రెండేళ్ల కుమారుడితో ఆత్మహత్య చేసుకోవడానికి భద్రాచలం బ్రిడ్జి పై నుండి గోదావరి నదిలో దూకింది. అదే సమయంలో అక్కడ ఉన్న బోటు నడిపే వ్యక్తి ప్రసాద్,చేపలు పట్టడానికి వెళ్ళిన ఇద్దరు యువకులు,డిడిఆర్ఎఫ్ బృందం మహిళ గోదావరి నదిలో దూకడాన్ని గమనించి వెంటనే స్పందించి అట్టి మహిళను,ఆమె రెండేళ్ల కుమారుడిని కాపాడారు.వెంటనే అంబులెన్స్ లో ఇరువురిని భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.వైద్యులు వారిరువురికి చికిత్సను అందించి ప్రాణాపాయస్థితి నుంచి కాపాడటం జరిగింది.తక్షణమే స్పందించి తల్లీ,కొడుకు ప్రాణాలను కాపాడిన బోటు ప్రసాద్,డిడిఆర్ఎఫ్ బృందం సభ్యులు మరియు ఇద్దరు స్థానిక యువకులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.



# వరుస అగ్ని ప్రమాదాలు ఆందోళనకరం

– సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు వితరణ





**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలంలోని వరుస అగ్ని ప్రమాదాలు ఆందోళనకరంగా ఉన్నాయని దుమ్ముగూడెం మండలంలోని అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సర్పంచ్ ల సంఘం డిమాండ్ చేసింది దుమ్ముగూడెం మండలంలో ఇటీవల వరుసగా జరిగిన అగ్ని ప్రమాదంలో నాలుగు పురిల్లు దగ్ధమై అందులో నివసిస్తున్న ఆదివాసి ప్రజలు నిరాశ్రయులయ్యారు దుమ్ముగూడెం మండల సర్పంచ్ ల సంఘం ఆధ్వర్యంలో బాదిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు బియ్యం దుస్తులను కుటుంబానికి ఐదువేల రూపాయల చొప్పున నగదును పంపిణీ చేశారు మండల పరిధిలోని పైడాకుల మడుగు గ్రామంలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాన్ని సర్పంచులు సంఘం ఆధ్వర్యంలో పరామర్శించి ఆ కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పలువురు సర్పంచ్ లు మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలంలో గత కొన్ని రోజులుగా వరుసగా అగ్ని ప్రమాదాలు సంభవించి పలు కుటుంబాలు సర్వం కోల్పోయి రోడ్డున పడ్డాయని మండల కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రం ఉంటే నష్టం తగ్గేదని వారు అన్నారు అతి పెద్ద మండలమైన దుమ్ముగూడెం లోని అగ్నిమాపక కేంద్రాన్ని నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లనట్లు సర్పంచ్ ల సంఘం సభ్యులు తెలిపారు మండలంలోని మహదేవపురం రామచంద్రపురం పైడాకుల మడుగు గ్రామాల్లో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదాలపై వారు ఆందోళన చెందారు బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని బాధిత కుటుంబాలకు వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మట్టా వెంకటేశ్వరరావు పలువురు గ్రామపంచాయతీ సర్పంచ్ లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నఅరుణాచల క్షేత్రం ఆధ్వర్యంలో వితరణ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల పరిధిలోని పైడాకులమడుగు గ్రామానికి చెందిన వర్సా రాముడు అనే వ్యక్తికి చెందిన పూరిల్లు శనివారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమై బాధిత కుటుంబం నిరాశ్రులయ్యారు విషయం తెలుసుకున్న నరసాపురం గ్రామంలో ఉన్న చిన్న అరుణాచల క్షేత్ర వ్యవస్థాపకుడు శివనాగ స్వామి తమ ఆలయ సిబ్బందితో కలిసి పైడాకుల మడుగు గ్రామాన్ని సందర్శించి బాదిత కుటుంబాన్ని పరామర్శించారు ఈ సందర్భంగా సుమారు నాలుగువేల రూపాయలు విలువచేసే నిత్యవసర సరుకులు బియ్యం దుస్తులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అరుణసేవ గణాలు రమాదేవి సుజాత లలిత వాణి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కనుబుద్ధి దేవా పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా బ్రౌచర్‌లు ప్రదానం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం నందు ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా ప్రపంచ పర్యావరణ పరిరక్షణ, భూమిని కాపాడటం, నీటి నిల్వ మొదలగు అంశాలను వివరించే బ్రౌచర్స్ ను పర్యావరణ ప్రేమికులు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సేవా తత్పరులు సంఘం వెంకట పుల్లయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ .. ధరిత్రిని కాపాడటం మన అందరి బాధ్యత అని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలను వారి ప్రతినిధి ఫరీదా టాంపెల్ సూచనల ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ప్రముఖ పర్యావరణ ప్రేమికులు జేవీఎస్ చంద్ర శేఖర్, గ్రీన్ వారియర్ వృక్ష మిత్ర లయన్ డా.గోళ్ళ భూపతి రావులు మాట్లాడుతూ డబ్ల్యూడబ్ల్యూఎఫ్ సంస్థ సూచించిన విధంగా శనివారం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు లైట్స్ ఆఫ్ చేసి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. అదేవిధంగా విద్యుత్ ఆదా బ్యాంకాక్ లో 73.35 మెగా వాట్స్ తగ్గిందని వివరించారు.



# జాతీయస్థాయి కల్చరల్ పోటీల్లో రాష్ట్రానికి మూడు పథకాలు

– భద్రాచల క్షేత్ర విశిష్టతను జాతీయస్థాయి వేదికపై తెలిపిన దుమ్ముగూడెం ఉపాధ్యాయుడు మళ్ళ మోహన్ కుమార్



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** సెంట్రల్ సివిల్ సర్వీస్ కల్చరల్ బోర్డ్ న్యూఢిల్లీ లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొన్న కళాకారులు మూడు పథకాలను సాధించినట్లు దుమ్ముగూడెం మండలానికి చెందిన ఉపాధ్యాయుడు మళ్ళా మోహన్ కుమార్ ప్రభాతవార్తకు తెలిపారు న్యూఢిల్లీలో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాల పోటీల్లో దేశం నలుమూలల నుండి సుమారు 20 రాష్ట్రాలకు చెందిన కళాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు తెలంగాణ రాష్ట్రం నుండి 47 మంది కళాకారులు పాల్గొనగా అందులో దుమ్ముగూడెం మండలానికి చెందిన పెద్దపాడు ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు మళ్ళా మోహన్ కుమార్ ఒకరు ఢిల్లీలో నిర్వహించిన ఈ సాంస్కృతిక పోటీలు శనివారం ముగిశాయి తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొన్న కళాకారులకు వెస్టన్ మ్యూజిక్ వాయిద్య సంగీతం నాటకం తదితర అంశాల్లో మూడు పథకాలను కైవసం చేసుకున్నారు వరంగల్ హైదరాబాద్ కరీంనగర్ కు చెందిన కళాకారులకు ఈ మూడు పథకాలు వచ్చాయి జాతీయ స్థాయిలో జరిగిన ఈ



పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి మూడు పథకాలు రావడం సంతోషకరమని పథకాలు సాధించిన కళాకారులను అభినందించారు అలాగే రాష్ట్ర జాతీయ స్థాయిలో జరిగే వివిధ పోటీలు ట్రైనింగ్ లలో పాల్గొన్న మోహన్ కుమార్ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సాంప్రదాయాలు భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవాలయ చరిత్ర విశిష్టతను వేదికలపై జాతీయస్థాయిలో తెలిసేలా పలు ప్రసంగాలు ప్రదర్శనలు చేశారు అలాగే నిర్వాహకులను భద్రాచల దేవాలయ శాలువాలు కండువాలతో సన్మానించారు భద్రాచల పుణ్యక్షేత్ర ప్రసాదాలను నిర్వాహకులకు అందించారు.

## కోల్ ఇండియా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా





కొత్తగూడెం, మార్చి 28 (ప్రభాతవార్త): భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ (బీసీసీఎల్) ఆధ్వర్యంలో ధన్బాద్ లో ఈ నెల 25 నుండి 28 వ తేదీ వరకు 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కోల్ ఇండియా స్థాయి లో మొత్తం సిఐఎల్ నుండి 9 కంపనీలు పాల్గొన్న సిల్ ఇంటర్ కంపెనీ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో సింగరేణి సంస్థ మొత్తం 2 గోల్డ్ మెడల్స్ ను కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి ప్రతిభను మరింత ఎత్తుకు తీసుకువెళ్లడం జరిగింది. వెటరన్ 45+ పురుషుల సింగిల్స్ విభాగంలో డిజిఎం (ఫారెస్ట్రీ), శ్రీరాంపూర్ ఏరియా ఏ.బి. హరినారాయణ ఫైనల్ మ్యాచ్ గెలిచి బంగారు పతకం సాధించగా, వెటరన్ 45+ డబుల్స్ విభాగంలో డిజిఎం (ఫారెస్ట్రీ), శ్రీరాంపూర్ ఏరియా ఏ.బి. హరినారాయణ, జనరల్ అసిస్టెంట్, కేటీకే1, భూపాలపల్లి ఏరియా పోగుల శంకరయ్య జంటగా పోటీ చేసి ఫైనల్ మ్యాచ్ గెలిచి బంగారు పతకాలు సాధించి భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ కుమార్ అగర్వాల్ చేతులమీదుగా గోల్డ్ మెడల్ అందుకుని సత్కరించబడ్డారు. జీఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణ రావు ఈ టోర్నమెంట్‌లో గోల్డ్ మెడల్స్ గెలుచుకున్న క్రీడాకారులను అభినందించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ సువర్ణావకాశం

- జిల్లా వ్యాప్తంగా 12 బెంచీలు ఏర్పాటు
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

కొత్తగూడెం, మార్చి 28 (ప్రభాతవార్త):





కోర్టుల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక అద్భుతమైన వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శనివారం పేర్కొన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ... రాజీ మార్గమే రాజమార్గము అని రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా ఇరుపక్షాలు స్నేహపూర్వక వాతావరణం లో తమ కేసులను పరిష్కరించుకొనుటకు సువర్ణ అవకాశమని తెలిపారు. సివిల్ కేసులు, కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, మైంటెనెన్సు కేసులు, బ్యాంక్ రికవరీ మరియు మోటార్ వాహన ప్రమాద బీమా కేసులను ఇరు వర్గాలు పరస్పర అంగీకారంతో రాజీ పడాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కేసు పరిష్కారమైతే కోర్టు ఫీజు తిరిగి చెల్లించబడుతుందని, దీనివల్ల సమయం మరియు డబ్బు రెండూ ఆదా అవుతాయని వివరించారు. ఇక్కడ కేసు పరిష్కారం కావడం వల్ల ఇరు పక్షాల మధ్య శత్రుత్వం పోయి సఖ్యత పెరుగుతుందని, లోక్ అదాలత్ ఇచ్చే తీర్పు సివిల్ కోర్టు డిక్రీతో సమానమని, దీనిపై మళ్ళీ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కక్షి దారులకు పులిహార మరియు మంచినీళ్ల సదుపాయాన్ని ఎస్బిఐ బ్యాంక్ వారి సౌజన్యంతో కల్పించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, మెజిస్ట్రేట్స్ సుచరిత, బత్తుల రవికుమార్, వినయ్ కుమార్, సాయి శ్రీ, సీనియర్ జూనియర్ న్యాయవాదులు, పోలీస్ అధికారులు కోర్ట్ సిబ్బంది, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్ల కుమారుడితో కలిసి గోదావరి నదిలో దూకిన మహిళ

- కాపాడిన స్థానిక యువకులు, డిడిఆర్ఎఫ్ బృందం
- అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు...

కొత్తగూడెం క్రైమ్, మార్చి 28 (ప్రభాతవార్త):



పాల్వంచ మంచికంటి నగర్ కు చెందిన స్వరూప అనే మహిళ కుటుంబ కలహాలతో శనివారం మధ్యాహ్నం సమయంలో తన రెండేళ్ల కుమారుడితో ఆత్మహత్య చేసుకోవడానికి భద్రాచలం బ్రిడ్జి పై నుండి గోదావరి నదిలో దూకింది. అదే సమయంలో అక్కడ ఉన్న బోటు నడిపే వ్యక్తి ప్రసాద్, చేపలు పట్టడానికి వెళ్ళిన ఇద్దరు యువకులు, డిడిఆర్ఎఫ్ బృందం మహిళ గోదావరి నదిలో దూకడాన్ని గమనించి వెంటనే స్పందించి ఆట్టి మహిళను, ఆమె రెండేళ్ల కుమారుడిని కాపాడారు. వెంటనే అంబులెన్స్ లో ఇరువురిని భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు వారిరువురికి చికిత్సను అందించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడటం జరిగింది. తక్షణమే స్పందించి తల్లీ,కొ దుకు ప్రాణాలను కాపాడిన బోటు ప్రసాద్, డిడిఆర్ఎఫ్ బృందం సభ్యులు, ఇద్దరు స్థానిక యువకులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు పనివేళలో మార్పులు చేయాలి

కొత్తగూడెం టౌన్, మార్చి 28 (ప్రభాతవార్త):



సింగరేణిలో పనిచేస్తున్న సివిక్ కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్ర ఎండల నేపథ్యంలో ఎండల తీవ్రతకు గురికాకుండా పని వేళల్లో మార్పులు చేయాలని, కార్మికులకు మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ ను సప్లై చేయాలని, రక్షణ చర్యలు చేపట్టాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని హాస్పటల్ ఏరియా తోపాటు ఇతర కాంట్రాక్ట్ కార్మికుల పని ప్రదేశాల్లో కాంట్రాక్ట్ కార్మికుల తో కలిసి నిరసన తెలియజేశారు. గత కొన్ని రోజుల నుండి ఎండలు తీవ్రంగా పెరగడంతో కాంట్రాక్ట్ కార్మికులు మిట్ట మధ్యాహ్నం రోడ్లపై పనులు చేస్తూ తీవ్ర అస్వస్థకు గురి అవుతున్నారని, ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సింగరేణి యాజమాన్యం దీనిపై స్పందించాలని, రక్షణ చర్యలతో పాటు పనివేళల్లో ప్రతి సంవత్సరం లాగా మార్పులు చేసి విధులకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం చంద్రశేఖర్, సంజీవరావు, రమణ, అప్పారావు, లక్ష్మి, కృష్ణవేణి, పద్మ, సుశాంత్, రామకృష్ణ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## మారుపేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలి..

- టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

రుద్రంపూర్, మార్చి 28 (ప్రభాతవార్త): జూలై, నవంబర్ నెలలో అర్హత కలిగి అన్ఫిట్ చేయని కార్మికులకు తిరిగి మెడికల్ బోర్డు నిర్వహించాలని, విజిలెన్స్ లో ఉన్న మారుపేరుల సమస్యను వెంటనే పరిష్కరించాలని టీబీజీకేఎస్ ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ డిమాండ్ చేసారు. టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో శనివారం కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ కార్మిక సంఘాలు, కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలన్నారు. గత సంవత్సరం కాలంగా మెడికల్ బోర్డు కోసం ఎదురుచూస్తున్న రెండు వేలకు పైగా కార్మికులన్యాయం చేయాలని, సింగరేణి యాజమాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలన్నారు. వీకే కోల్ మైన్ ను సింగరేణి యంత్రాలతో సింగరేణి ఉద్యోగులతో బొగ్గు వెలికి తీయాలని, కొత్తగూడెం ఏరియా లో సర్ఫస్ లో ఉన్న ఖాళీలను వీవీకే అండర్ గ్రౌండ్ కార్మికుల తో పారదర్శకంగా ఎటువంటి పైరవీలు లేకుండా నింపాలన్నారు. కొత్తగూడెం ఏరియా వ్యాప్తంగా అన్ని గనులు, డిపార్ట్మెంట్లలో టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో చీఫ్ జనరల్ కాపుకృష్ణ పాల్గొని గనిలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి గని మేనేజర్లకు, డిపార్ట్మెంట్ హెడ్ లకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బోరింగ్ శంకర్, గిన్నారపు మహేందర్, నేమిళ్ల వెంకటేశ్వర్లు, రాజకుమార్, కృష్ణయ్య, వెంకట్, విజయ్ కుమార్, జిమ్మిడి అనుదీప్, రాజేశ్వరరావు, బాలాజీ, గడప రాజేష్, అన్వర్ పాషా, సుధాకర్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.



## టెర్మినల్ బెనెఫిట్స్ చెల్లింపులను సకాలంలో పూర్తి చేయాలి

- జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్

కొత్తగూడెం, మార్చి 28 (ప్రభాతవార్త):



సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జీఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ సమీక్షి ంచారు. ఈ సందర్భముగా ఆయన ఏరియాల వారీగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కారుణ్య నియమకాలు, టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల ప్రక్రియల గురించి సమీక్షి ంచి, ఉద్యోగులకు సంబంధించిన టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులను సకాలం లో పూర్తి చేయాలని, ఉద్యోగుల సంక్షేమం కి సంబంధించిన అంశాలలో ఎటువంటి జాప్యం చేయకుండా నిబంధనలనుసరించి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## ఈనెల 31న క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు జిల్లా స్థాయి ఎంపికలు

కొత్తగూడెం టౌన్, మార్చి 28 (ప్రభాతవార్త):

తెలంగాణా క్రీడా ప్రాధికార సంస్థ, తెలంగాణా స్పోర్ట్స్ స్కూల్, క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశాలు జిల్లా లోని అన్ని మండలలో ఈనెల 13 నుండి 26 వరకు మండల స్థాయి ఎంపికలు స్థానిక మండల విద్యాశాఖాధికారి సమక్షంలో పూర్తిచేయటం జరిగింది. మండల స్థాయి లో ఎంపిక చేయబడిన బాల బాలికలకు ఈనెల 31న ప్రకాశం స్టేడియం, కొత్తగూడెం లో జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించటం జరుగుతుందని జిల్లా యువజన అధికారి పరంధామ రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికలు నిర్వహించి 20 మంది విద్యార్థులను (10 బాయ్స్, 10 గర్ల్స్) ను హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్, హైదరాబాద్ లో ఏప్రిల్ 27 నుంచి మే 1వ వరకు నిర్వహించు రాష్ట్ర స్థాయి సెలెక్షన్స్ కు పంపటం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఎంపికల వివరాలకు తమ కార్యాలయంలో లేదా 9505423226, 9966125087 సెల్ నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

# క్రీడాకారులకు టిఎన్ఆర్ ట్రస్ట్ చేయూత...

**- శంభో 11 టీంకు సిఐ నరేష్ కుమార్ చేతుల మీదుగా టీషర్టులు, క్యాప్‌లు అందజేత**

**కొత్తగూడెం, మార్చి 28 ప్రభాతవార్త:**



క్రీడాకారులతో సిఐ నరేష్ కుమార్, శంభో 11 కెప్టెన్ శంకర్



మాట్లాడుతున్న సిఐ నరేష్ కుమార్

తన తండ్రి తాండ్ర నారాయణరావు పేరున ఏర్పాటు చేసిన టిఎన్ఆర్ ట్రస్ట్ ద్వారా తాండ్ర వెంకటేశ్వరరావు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో కొత్తగూడెం ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ పోటీలు గత నాలుగు రోజులుగా కొనసాగుతున్నాయి. ఈ పోటీల్లో శంభో 11 జట్టు కెప్టెన్ శంకర్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలో పాల్గొన్న టీం సభ్యులకు టిఎన్ఆర్ ట్రస్ట్ టీ షర్ట్ లు, క్యాప్ లను సైబర్ క్రైమ్ సీఐ నరేష్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ట్రస్ట్ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కెప్టెన్ శంకర్ మాట్లాడుతూ... టిఎన్ఆర్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు తమ వంతు చేయూత అందించడంతో పాటు క్రీడా పోటీలకు కూడా సహాయ సహకారాలు అందించడం ప్రశంసనీయమని అన్నారు. అడిగిన వెంటనే సేవ చేయడానికి ముందుకు వచ్చే మంచి గుణం కలిగిన టిఎన్ఆర్ ట్రస్ట్ అధినేతను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తాండ్ర నాగబాబు, ఇనుగంటి రాము, తాండ్ర బుచ్చిబాబు, నరాటి ప్రసాద్, మారెడ్ల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాత పద్ధతిలో మెడికల్ బోర్డును నిర్వహించాలి

**- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం వ్యాఖ్యలపై అభ్యంతరం**

**- పివికే5 గనిలో నల్ల రిబ్బన్లతో వినూత్న నిరసన**

**రుద్రంపూర్, మార్చి 28 ప్రభాతవార్త:**



కార్మిక వ్యతిరేక వ్యాఖ్యలను కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంఘం ఐఎన్టీయుసి నాయకులు సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట దొంగ నిరసన దీక్షలు చేస్తుందని ఏఐటియుసి అనుబంధం సింగరేణి కాలనీ, వర్కర్స్ యూనియన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులపై చేస్తున్న నిరక్ష్యాన్లికి నిరసనగా గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలో పివికే 5 గని కార్మికులు వినూత్నంగా రాష్ట్ర ప్రభుత్వనకి నిరసనసెగ తగిలే విధంగా నల్ల రిబ్బన్లు మొఖానికి కట్టుకుని ప్లే కార్డ్స్ తో నిరసన తెలిపారు. అనంతరం అంబేత్కర్ చిత్రపటానికి వినతిపత్రం అందచేశారు. సింగరేణి కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా సింగరేణి కార్మికుల కుటుంబల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల మెడికల్ అన్ ఫిట్ వల్ల సింగరేణిపై ఆర్థిక భారం పడిందని అసెంబ్లీలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కార్మిక వ్యతిరేక వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు. సింగరేణి కార్మిక వ్యతిరేక వ్యాఖ్యలను కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంఘం ఐఎన్టీయుసి నాయకులు సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట దొంగ నిరసన దీక్షలు చేపట్టడం హాస్యాస్పదమని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కార్మికులకు పాత పద్ధతిలో మెడికల్ బోర్డును నిర్వహించాలని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్ లో విధులు నిర్వహిస్తున్న జనరల్ అసిస్టెంట్స్ ను సర్ఫేస్ కన్వర్షన్ చేసి ఏరియాలో ఖాళీలు భర్తీ చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి వి.మల్లికార్జున్ రావు, సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, పివికే 5 పిట్ కార్యదర్శి భుక్య రమేష్, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కమల్, అసిస్టెంట్ ఫిట్ సందీప్ సేఫ్టీ కమిటీ సభ్యులు రామచందర్ మహేష్, సుమన్, కుమార్ రావు, జనరల్ షిఫ్ట్ ఇంచార్జ్ సంజీవ్, సుభాష్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ లక్ష్మణ్ జాయింట్ సెక్రెటరీ దేవ సింగ్, గణేష్, నరేష్, ఫక్రుద్దీన్, శివ, వినోద్, సురేష్, సంతానం, దాసరి శీను, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయం...

**- ఏఐటియుసి ఆధ్వర్యంలో సేవ్ సింగరేణి భారీ బైక్ ర్యాలీ**

**రుద్రంపూర్, మార్చి 28 ప్రభాతవార్త:**





సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న "సేవ్ సింగరేణి జాత్రాలో భాగంగా రుద్రంపూర్ ప్రాంతంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది కార్మికులు పాల్గొన్న ఈ ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ లు ప్రసంగిస్తూ యాజమాన్య తీరుపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ... సింగరేణి సంస్థ మనుగడ సాగించాలంటే నూతన బొగ్గు బ్లాకులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై పడుతున్న ఆదాయపు పన్ను భారాన్ని కోల్ ఇండియా తరహాలో కంపెనీయే భరించాలని, లేనిపక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పాత పద్ధతిలోనే మెడికల్ బోర్డును కొనసాగించాలని, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. కార్పొరేట్ స్థాయిలో జరిగిన స్ట్రక్చర్ కమిటీ ఒప్పందాలను అమలు చేయకపోతే రానున్న రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. శాసనసభలో సింగరేణి కార్మికుల గొంతుకగా నిలిచిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తీరును కొనియాడారు. "సింగరేణి మనుగడ కోసం, కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపు కోసం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కునంనేని సాంబశివరావు అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. కార్మికుల పక్షాన ఆయన చేస్తున్న పోరాటాన్ని ఆయన వివరించారు. మార్చి 30న ముగియనున్న ఈ జాతాలో సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఏకమై తమ హక్కులను కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ మాట్లాడుతూ... కార్మికుల చిరకాల వాంఛ అయిన సొంత ఇంటి పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ అన్‌ఫిట్ అయిన కార్మికుల డిపెండెంట్లకు, వివిధ కారణాలతో ఆగిపోయిన కార్మికుల పిల్లలకు వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు ఇవ్వాలని, ఎన్ 1 సర్క్యులర్‌ను రద్దు చేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేట్ స్థాయిలో జరిగిన స్ట్రక్చర్ మీటింగ్ ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని, లేదంటే సింగరేణి వ్యాప్తంగా కార్మిక గర్జన తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జాతాను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ లు వీరభద్రం, వై వి రావు, ముస్కె సమ్మయ్య, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, గట్టయ్య, సందేబోయిన శ్రీనివాస్, నాగేశ్వరరావు, రాము, గుమ్మడి వీరయ్య, హీరాలాల్, ఎంఆర్కె ప్రసాద్, కమల్, మధు కృష్ణ, రాజేశ్వరరావు, సాంబమూర్తి, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.




## త్రివేణి పాఠశాలలో "ఎర్త్ అవర్"...

**- విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు**

**లక్ష్మీదేవిపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:**




పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చాటిచెబుతూ స్థానిక కొత్తగూడెంలోని త్రివేణి పాఠశాలలో ఖిఎర్త్ అవర్ఖి అవగాహన సదస్సు, సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, వీరేంద్ర చౌదరి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భూతాపాన్ని తగ్గించి, మాతృభూమిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను వారు వివరించారు. విద్యుత్ పొదుపు మరియు పర్యావరణ హితమైన అలవాట్లను చిన్నతనం నుంచే అలవర్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి "పర్యావరణాన్ని కాపాడతామని, కాలుష్యాన్ని తగ్గిస్తామని, భూమిని భావి తరాలకు పచ్చని నిలయంగా మారుస్తామని" గంభీరంగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామంటూ అందరూ సంతకాల సేకరణలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సి. ఆర్. ఓ కె. మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, మూర్తి, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, క్యాంపస్ ఇన్చార్జ్ శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ

**- ప్రజలకు సౌలభ్యం...**

**- నిల్వపై ఆందోళనలు**

**- రేషన్ డీలర్లకు కొత్త సవాళ్లు**

**పాల్వంచ టౌన్, మార్చి 28(ప్రభాతవార్త):**



రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా రేషన్ బియ్యాన్ని ప్రతి నెల 1 నుంచి 15 లోపు ఇస్తారు,ఏప్రిల్ 1నుంచి మూడు నెలల రేషన్ఓ బియ్యం ఒకేసారి ఇవ్వాలనే నిర్ణయం అమల్లోకి వస్తోంది.ఈ విధానం ద్వారా లబ్ధిదారులు తరచుగా దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం ప్రకారం,సరఫరా వ్యవస్థను సులభతరం చేయడం,రవాణా ఖర్చులు తగ్గించడం ప్రధాన లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఒకేసారి మూడు నెలల బియ్యం అందుకోవడం వల్ల పేద కుటుంబాలకు కొంతవరకు సౌలభ్యం కలుగుతుందని అభిప్రాయపడుతున్నారు. అయితే,గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఈ నిర్ణయంపై మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. మూడు నెలల బియ్యాన్ని నిల్వ చేసుకునే సదుపాయం లేని పేద కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందని ప్రజలు అంటున్నారు. ఎలుకలు,తేమ,నిల్వ సమస్యల కారణంగా బియ్యం నష్టం కలగొచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇంకా కొందరు లబ్ధిదారులు ఒకేసారి ఎక్కువ పరిమాణంలో బియ్యం తీసుకెళ్లడం కూడా కష్టంగా మారుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు,మహిళలకు ఇది భారంగా మారే అవకాశం ఉంది.రేషన్ డీలర్లు కూడా తమ సమస్యలను వెల్లడిస్తున్నారు.ఒకేసారి భారీ పరిమాణంలో బియ్యం నిల్వ చేయడం,పంపిణీ చేయడం కష్టతరమవుతుందని చెబుతున్నారు.గోదాముల సౌకర్యాలు సరిపోకపోవడం కూడా ఒక పెద్ద సమస్యగా మారింది.ఇదిలా ఉంటే,ప్రభుత్వం ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిశీలించి అవసరమైన మార్పులు చేస్తామని తెలిపింది.

## ట్రాఫిక్ నియమాలు పాటించండి

**- సురక్షితంగా గమ్యం చేరలి...**

**- అవగాహన సదస్సులో వైరా ఏసీపీ**

చింతకాని ప్రభాతవార్త మార్చి 28:



వాహన చోదకులు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షి తంగా గమ్యం చేరాలని వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణనష్టాన్నినివారించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన మూడోవ విడత "అరైవ్ అలైవ్" ప్రత్యేక కార్యక్రమం మండల పరిధిలో పందిళ్లపల్లి గ్రామంలో సర్పంచులు, స్థానిక ప్రజలు,వాహన డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహన డ్రైవర్లకు అఖిల కంటి ఆసుపత్రి వైద్య బృందంతో కంటి చూపు పరీక్షలు నిర్వహించారు ఆనంతరం ఏసీపీ మాట్లాడుతూ..రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని ప్రజలకు సూచించారు. ప్రజల



భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షి త డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో ఆదర్శ జిల్లా గా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన తెలిపారు.కార్యక్రమంలో వైరా సీఐ తాసిల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై వీరేందర్ ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.




## వైద్యులపై దాడులు అమానుషం...

**- దాడులకు పాల్పడిన వారిపై బి ఎన్ ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని డిమాండ్**

**- నిర్మల్ ఘటనపై విలేకరుల సమావేశంలో ఐ ఎం ఏ సభ్యులు**

ఖమ్మం వైద్య విభాగం, మార్చి 28(ప్రభాతవార్త):



వైద్యో నాయరణో హరి అన్నారు పెద్దలు అలాంటి దైవం లాంటి డాక్టర్ వృత్తిలో ఉండి ఎంతో మంది ప్రాణాలను కాపాడాలని ఈ వృత్తిలోకి వచ్చిన మాపైనే దాడులకు పాల్పడటం అమానుషమైన చర్య అని ఖమ్మం ఐ ఎం ఏ ప్రధాన కార్యదర్శి ముక్కపాటి కోటేశ్వరరావు,ఐ ఎం ఏ సభ్యులు అన్నారు.నిర్మల్ సంఘటన పై శనివారం స్థానిక ప్రవేట్ ఆసుపత్రి లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిర్మల్ లో ఎంతో అంకిత బావంతో వైద్యం చేస్తున్న చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ సంతోష్ రాజ్ పై జరిగిన శారీరక దాడిని ఖమ్మం లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ ఎం ఏ )తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు.రోగి డిశ్చార్జ్ అయిన తర్వాత వారి వ్యక్తి గత ప్రయోజనం కోసం వైద్య బిల్లులను పెంచాలన్న రోగి సహాయకులు చట్ట విరుద్ధమైన డిమాండ్ ను వైద్యుడు తిరస్కరించిన నేపథ్యంలో దాడికి పాల్పడటం హెయమైన చర్యని అన్నారు.ఈ దాడి,హింస ద్వారా ఒక వైద్య నిపుణుడిని మోసపూరికార్యకలాపాలకు పాల్పడేలా ప్రేరేపించడం చట్టరీత్యా నేరమణి అన్నారు..వృత్తిపరమైన సమగ్రతను కాపాడుతున్న వైద్యులను వేధించడాన్ని సహించబోమని ఖమ్మం ఐఎంఏ స్పష్టం చేస్తోందని అన్నారు. గత నెల ఫిబ్రవరి 21 న హైదరాబాద్ నగరంలో కూడ దాడి జరిందని గుర్తు చేశారు. ఈలా దాదులు జరుగుతుంటే మేము ఎలా ప్రజలకు సేవ చేయాలని ఆవేదన వ్యక్తపరిచారు.కొత్త క్రిమినల్ చట్టాలు మారిన నేపథ్యంలోభారతీయ న్యాయ స్థానం కింద దాడులకు పాల్పడ్డ వారిపై కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు.దాడులకు పాల్పడిన వారిపై బీఎన్ఎస్ లోని సెక్షన్లు111 (సంఘటిత నేరం), సెక్షన్ 122 (స్వచ్ఛందంగా హాని కలిగించడం,ఆస్తిని బలవంతంగా లాక్కోవడం /చట్టవిరుద్ధమైన చర్యకు బలవంతం చేయడం), సెక్షన్ 324 (దుష్ప్రవర్తన),సెక్షన్ 351 (నేరపూరత, బెదిరింపు) సెక్షల క్రింద కేసు చేసి శిక్షి ంచాలని డిమాండ్ చేశారు.ప్రస్తుత చట్టపరమైన నిబంధన ప్రకారం, ఆరోగ్య కార్యకర్తలపైఈ దారుణమైన చర్యలో పాల్గొన్న ఏ ఒక్కరికీ బెయిల్ మంజూరు కాకుండా పోలీసులుచర్యలు తీసుకోవాలని ఐ ఎం ఏ డిమాండ్ అని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం ఐతే రాష్ట్ర వ్యాప్త నిరసనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కూరపాటి హరిప్రసాద్,డాక్టర్ దుర్గ సురేష్, డాక్టర్ గట్టమనేని సురేష్, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వంశీ పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## భరత్ విద్యాసంస్థల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**- విద్యార్థుల ప్రతిభకు మెచ్చిన - నందిని**

**- సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి**

మధిర టౌన్ ప్రభాతవార్త:

మధిర పట్టణంలోని భరత్ విద్యాసంస్థల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా శ్రీమతి మల్లు నందిని విచ్చేసి విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత , వైస్ చైర్‌పర్సన్ కోన ధని కుమార్ , 6వ వార్డు కౌన్సిలర్ వేమిరెడ్డి లక్ష్మీ ్మ్ర తులసి , 15వ వార్డు కౌన్సిలర్ నకిరికంటి రాజేశ్వరి పాల్గొన్నారు. అలాగే భరత్ విద్యాసంస్థల అధినేతలు శీలం వెంకట రెడ్డి , శ్రీమతి విద్యాలత , రిటైర్డ్ ఎం.డి.ఓ వై. రామలింగారెడ్డి , పాఠశాలల ప్రిన్సిపల్స్ జింకల కోటేశ్వరరావు , డీన్ కె. రవీందర్ రెడ్డి , ప్రైమరీ ప్రిన్సిపల్ తాండ్ర ఉమా , ఇన్‌చార్జ్ బెల్లంకొండ స్రవంతి మరియు ఉపాధ్యాయులు పాల్గొని




కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా భరత్ విద్యాసంస్థల డైరెక్టర్ శీలం వెంకట రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ప్రతిభను కొనియాడుతూ వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షి ంచారు.కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. వివిధ నృత్యాలు, నాటికలు, పాటలతో సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం

మధిర మార్చి 29 ప్రభాతవార్త:

మధిర పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం వైదిక సాంప్రదాయాలకు అనుగుణంగా వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క పాల్గొన్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలతో వచ్చిన ఆమెకు కమిటీ సభ్యులు వంగవేటి రాజశేఖర్ ప్రధాన అర్చకులునారాయణచార్యులు దేవాలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి పట్టాభిషేక అనంతరం ఆమె పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీరాముడు ధర్మానికి, న్యాయానికి, సత్యానికి ప్రతీక అని కొనియాడారు. శ్రీరాముని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాల్సిన అవసరం ఉందని,



వాటి ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సురం శెట్టి కిషోర్ మిరియాల వెంకటరమణ గుప్తా అవధానాల భాస్కర రావు, కమిటీ సభ్యులు గడ్డం సుగుణ , బొల్లేపల్లి వనజ, పిల్లలమర్రి ధనలక్షి ్మ్ర, చంపసాల నరసింహారావు లతోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో 1494 కేసులు పరిష్కారం..

**మధిర మార్చి 29 ప్రభాతవార్త:** జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా శనివారం మధిర కోర్టు పరిధిలో నిర్వహించిన లోక్ అదాలత్ విజయవంతమైంది. మధిర కోర్టు న్యాయమూర్తి వేముల దీప్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అదాలత్ లో1494 కేసులు పరిష్కరం అయ్యాయని ఆమె తెలిపారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు 452 కేసులు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు 551 కేసులు పరిష్కరించడం జరిగినట్లు తెలిపారు. అంతకుముందు జరిగిన న్యాయ చైతన్య సదస్సు నందు జడ్జి మాట్లాడుతూ చిన్న చిన్న తగాదాల విషయంలో కోర్టుల చుట్టూ తిరిగే కంటే రాజీ పడటం ద్వారా ఇరు వర్గాల సమయం, డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. లోక్ అదాలత్ ప్రతి 3 నెలలకు ఒకసారి జరుగుతుందన్నారు.భార్య భర్తల తగాదాలు, సివిల్



కేసులు,చెక్ బౌన్స్ కేసులు,ప్రామోసరీ నోటు కేసులు, లోన్, ఆస్తి తగాదాలు లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పి పి జున్ను భద్రయ్య, బార్ ప్రెసిడెంట్ బి.పుల్లారావు, మధిర రూరల్ సీఐ డి.మధు, న్యాయవాదులు ఎన్. జనార్ధన్ , చావలి రామరాజు,కె. విజయ్ కుమార్, జె రమేష్, కోర్టు సూపర్డెంట్లు టి వెంకన్న,సి హెచ్ మల్లేశ్వర రావు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, పి ఎల్ వి వెంకట్ పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన తహసిల్దార్లు

ఖమ్మం మార్చి 28, ప్రభాతవార్త:



ఖమ్మం అర్బన్ తహసీల్దారు గా డి. జయచందర్, కూసుమంచి తహసీల్దారుగా సైదులు బాధ్యతలు స్వీకరించిన అనంతరం శనివారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందించారు. బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్లను జిల్లా కలెక్టర్ అభినందించారు.

వార్త







# రారాజైన జగధభిరాముడు

**లోకకళ్యాణ కారకుడికి వైభవోపేతంగా పట్టాభిషేకం**

**రాజఠీవితో కనిపించిన రామయ్యను చూసి పులకరించిన భక్తజనం**

**పట్టువస్త్రసాలు సమర్పించిన రాష్ట్ర గవర్నర్ శివ కుమార్ శుక్లా దంపతులు**

**హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

భద్రాచలం ప్రభాతవార్త : జగత్ రక్షకుడు ... ధర్మ సంస్థాపకుడు .. లోకకళ్యాణ కారకుడైన భద్రాద్రి రామయ్య మహాపట్టాభిషేకం మహోత్సవం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలోని మిథిలాస్టేడియం నందు ఏకశిల్పాకళావేదిక మండపంలో శనివారం వైభవోపేతంగా జరిగింది. దేవస్థాన ఆవరణలోని మిథిలా ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలను ఆశేష భక్తజనం ఆత్యంత భక్తిభావంతో కన్నులారా వీక్షించి తరలించారు. తెల్లవారుజామునే శ్రీస్వామి వారి ఆలయంలో అర్చకస్వాములు ఆరాధన నివేదన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు తిరువారాధన, సేవాకాలం, తీర్థగోష్టి, 7 గంటలకు శ్రీరామయణ క్రతువు - హవనములు, 8.30 నిమిషాలకు మహాపూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు సర్వస్వామి సర్వదర్శనాన్ని అందించారు.





## ఈ నెల 30న టీయూసీఐ నిరసన ఆందోళన

**- ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ)**

**- జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్ రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి28:**

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని, లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ ఈ నెల 30న కొత్తగూడెంలో జరుగు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి కోరారు. ఆయన శనివారం మణుగూరు ఏరియాలో టి యు సి ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 30న కొత్తగూడెం లో జరుగు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులను కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముందు తరాల కార్మిక వర్గం పోరాడి రక్త తర్పణ చేసి సాధించిన 29 కార్మిక చట్టాలను



రద్దుచేసి, కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టడానికి, కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేయడానికి లేబర్ కోడ్స్ ను తీసుకురావడం దుర్మార్గమన్నారు. లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో నల్ల బ్యాడ్జిలతో నిరసన

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 28:**

సింగరేణి మెడికల్ బోర్డు రద్దుకై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను కార్మికులు ఐక్యంగా ఉండి తిప్పి కొట్టాలని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మణుగూరు ఏరియాలో టి బి జి కె యస్ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ , టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ఇచ్చిన పిలుపులో భాగంగా అన్ని గనులు, డిపార్ట్ మెంట్ ల పై నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం చేపట్టి ఆయా గనుల హెచ్ . ఓ.డి లకు వినతి పత్రాలు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడు తూ ఈ నెల 30 న సింగరేణి వ్యాప్తంగా అన్ని జి యం కార్యాలయల ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడానికి టి బి జి కె యస్ కేంద్ర నాయకత్వం పిలుపు ఇవ్వడం జరిగిందని సోమవారం సాయంత్రం మణుగూరు ఏరియా లో జరిగే జి యం ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని




మద్దతు ప్రకటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, మురళీ కృష్ణ, జంగం రాజ్ కుమార్, సాంబార్ రాజ శేఖర్ దిశెట్టి రమేష్, పి కె నాగరాజు, కమటం పరమేష్, బొద్దుల ప్రవీణ్, గూగులోత్ రమేష్ నాయక్, వినయ్ కుమార్, చిరుత వెంకటేశ్వర్లు పడ్డం శ్రీనివాస్, వర్క్ షాప్ రెడ్డి,మస్తాన్, పీక శంకర్ కటారి ప్రసాద్, సర్వే నరేష్, ఇమ్రాన్, జ్యోతి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి రైల్వే సైడింగ్ కాంట్రాక్ట్ కార్మికులు నిరసన

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 28:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సింగరేణి రైల్వే సైడింగ్ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన రైల్వే సైడింగ్ కాంట్రాక్ట్ కార్మికులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు)రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతినెల ఏడవ తేదీ నాటికల్లా వేతనాలు చెల్లించాలని ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నప్పటికీ ఆచరణలో కొంతమంది కాంట్రాక్టర్లు అమలు చేయడం లేదన్నారు ఈనెలాఖరు నాటికి కూడా మణుగూరు ఏరియా రైల్వేసైడింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి ఫిబ్రవరి నెల వేతనాలు బ్యాంక్ ఖాతాలో జమ కాలేదన్నారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో పర్మినెంట్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులకు కూడా కిరాణా, ఇంటి కిరాయి, పిల్లల స్కూల్



ఫీజులు, కరెంట్ బిల్లు,ఆర్థిక లావాదేవీలు ఇలా ప్రతిదీ మూడో తేదీ నుండి మొదలై పదవ తేదీ వరకు లావాదేవీలు నడుస్తాయని అంతకుమించి జాప్యం జరిగితే ఆయా కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటాయని అన్నారు. ఇప్పటికైనా ఏరియా యాజమాన్యం స్పందించి రైల్వేసైడింగ్ కాంటాక్ట్ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించేలా తగు చర్యలు చేపట్టాలని కోరారు, ఈ కార్యక్రమంలో కుంటా రవి, జి నాగేశ్వరరావు, కె వీర్రాజు, ఎం సాంబశివరావు, కె నాగేశ్వరరావు, ఎం భావ్ సింగ్, రామకృష్ణ, రజబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## పేదల గుర్తింపుకు ఇంటింటి సర్వే ప్రారంభం

**పినపాక, ప్రభాతవార్త, మార్చి 28:**

మండలంలో పేదల గుర్తింపుకు సంబంధించిన ఇంటింటి సర్వే కార్యక్రమన్ని అధికారులు శనివారం నిర్వహించారు.పొట్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో సర్పంచ్ మద్దెల సమ్మయ్య,ఉపసర్పంచ్ కోరిపెల్లి రవీందర్,మాజీ సర్పంచ్ తోలేం కళ్యాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ మ్యాప్‌ను గీసి, గ్రామంలోని ప్రతి కుటుంబ సంబందించిన స్థితిగతులను ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యే విధంగా వివరించారు. అర్హులైన పేదలను ఖచ్చితంగా గుర్తించి ప్రభుత్వ పథకాలు వారికి చేరేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. అవసరమైతే మరల ఇంటింటి సర్వే నిర్వహించి వివరాలను సేకరిస్తామని అన్నారు.మాజీ సర్పంచ్ తోలేం కళ్యాణి మాట్లాడుతూ, 2003లో కూడా ఇలాంటి సర్వే నిర్వహించగా గ్రామానికి పలు అభివృద్ధి పనులు మంజూరు అయినట్లు గుర్తుచేశారు.అదే విధంగా ప్రస్తుతం సర్వే లో నిజమైన



లబ్ధిదారులను గుర్తించి గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో వార్డ్ సభ్యులు తోలేం మల్లేష్,ఉడుగుల రాము, కాంగ్రెస్ నాయకులు తోలేం కృష్ణ, పోలేబోయిన నాగేశ్వరావు,బడే అనిల్,చిట్టి శ్రీను, పోలేబోయిన రాంబాబు, ఏపీఎం విజయ,సి సి వెంకటలక్ష్మి ్క,సిఆర్‌పీలు పద్మ,అనూష,స్నేహ, అశ్విని,వీఓ అధ్యక్షురాలు బడే రమాదేవి,వీఓఏ బడే శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## గ్యాస్ కొరతపై ప్రభుత్వ వైఫల్యం బహిర్గతం

**- నో స్టాక్ బోర్డులతో ప్రజల ఆవేదన**

**- ఆదివాసీ సేన రాష్ట్ర ఎక్జిక్యూటివ్ కమిటి సభ్యుడు వజ్జా జ్యోతి బసు**

**మణుగూరు,ప్రభాతవార్త, మార్చి28:**



ప్రభుత్వాలు వాణిజ్య గ్యాస్ కే పరిమితులు, ప్రజలకూ అందుబాటులో గ్యాస్ ఉందని చెబుతున్నప్పటికీ, వంటగ్యాస్ (ఎల్ పీ జీ ) కొరత తీవ్ర స్థాయికి చేరుకుందని, గ్యాస్ ఏజెన్సీల వద్ద ఎక్కడ చూసినా నో స్టాక్ బోర్డు దర్శనమిస్తుండటం ప్రభుత్వ పాలనలో ఉన్న ఘోర వైఫల్యానికి నిదర్శనం అని ఆదివాసీ సేన రాష్ట్ర ఎక్జిక్యూటివ్ కమిటి సభ్యుడు వజ్జా జ్యోతి బసు అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం పత్రికా ప్రకటనల్లో గ్యాస్ సరఫరా సక్రమంగా జరుగుతోందని చెప్పడం పూర్తిగా అవాస్తవమని, క్షేత్రస్థాయిలో ప్రజలు రోజులు, వారాలు తిరిగినా గ్యాస్ సిలిండర్లు దొరకని దుస్థితి ఏర్పడిందనీ,. ఇది సాధారణ విషయం కాదని, ప్రజల ప్రాథమిక అవసరాన్ని కూడా నెరవేర్చలేని నిర్వాక పాలనకు ఇది స్పష్టమైన ఉదాహరణ అని, అధికారులకు పాలనపై ఎలాంటి స్పష్టత లేకపోవడం, గ్యాస్ ఏజెన్సీల వద్ద లభ్యతపై సరైన సమాచారం లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, ముఖ్యంగా గ్రామీణ మరియు ఆదివాసీ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా మారిందనీ, ప్రభుత్వం వెంటనే స్పందించి గ్యాస్ సరఫరాను సక్రమంగా పునరుద్ధరించకపోతే, ఆదివాసీ సేన ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నాము. ప్రజలతో కలిసి రోడ్డెక్కి పోరాటానికి సిద్ధమవుతున్నామనీ, ప్రజల సహనాన్ని పరీక్షించకుండా, నో స్టాక్ బోర్డు ఏర్పాటు కారణమైన , నిరక్ష ్యప్లు అధికారులూ, బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని, వాస్తవ సమచారం నూ అధికారులు, ప్రభుత్వం నూ బహిర్గతం చేయాలని అయన కోరారు.

## ఎల్ అండ్ టీ కంపెనీ ప్యానెల్ అడ్వకేట్ గా చార్లెస్ వినయ్

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:** ప్రముఖ వ్యాపార సంస్థ ఎల్ అండ్ టీ తన




వ్యాపార లావాదేవీల్లో ఎదురయ్యే న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి గాను ఖమ్మం జిల్లా కోర్టు న్యాయవాది చార్లెస్ వినయ్ ను నియమించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు తెలియజేశారు. ఈ నియామకం పట్ల ఖమ్మం జిల్లా కోర్టు సీనియర్ జూనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది చార్లెస్ వినయ్ కి అభినందనలు తెలియజేశారు. తనపై నమ్మకంతో సంస్థ తనను ప్యానెల్ అడ్వకేట్ గా నియమించినందుకు సంస్థ ప్రతినిధులకు చార్లెస్ కృతజ్ఞతలు తెలిపారు. ఇది తన కెరీర్ లో మైలు రాయి అని అభిప్రాయపడ్డారు. తనను అభినందించిన సీనియర్, జూనియర్ అడ్వకేట్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**– టీజీ ఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్ కోటేశ్వరరావు**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 28:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని పేరంటాల చెరువు వద్ద టీజీ ఎస్పీఎఫ్ బీటిపిఎస్ యూనిట్ ఆధ్వర్యంలో "స్వచ్ఛ తెలంగాణ–క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీ ఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్ కోటేశ్వరరావు, అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతి పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం చెరువు పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త చెదారాన్ని తొలగించి పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అడిషనల్ కమాండెంట్ కోటేశ్వరరావు మాట్లాడుతూ డైరెక్టర్ జనరల్ టీజీ ఎస్పీఎఫ్ స్వాతి లక్రా ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అని, పర్యావరణాన్ని కాపాడితే అది మనల్ని ఎల్లప్పుడూ కాపాడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా ఒకచోట చేర్చి సరైన విధంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.ప్లాస్టిక్



వ్యర్థాలు చెరువుల్లో కలవడం వల్ల ఆ నీటిని తాగే జీవులు అనారోగ్యానికి గురవుతున్నాయని, భూసారం కూడా దెబ్బతింటుందని అన్నారు.ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని గ్రామం, మండలం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రమేష్, చందు, సర్పంచ్ ఉషారాణి, ఉప సర్పంచ్ రమేష్ ఎస్పీఎఫ్ కానిస్టేబుళ్ల సిబ్బంది, వార్డ్ నెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 24 ఏరియా సీత రామాలయంలో అన్నదానం

ఇల్లందు అర్బన్,మార్చి 28, ప్రభాతవార్త: 24 ఏరియా సీత రామాలయం లో శనివారం మహా అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ హాజరై మహా అన్నదాన ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాముని ఆశీస్సులతో ప్రతి ఇంట ఆయురారోగ్యాలతో, పిల్లాపాపలతో, పాడి పంటలతో, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే. సారయ్య, 22వ వార్డ్ కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్, మాదాసు సుమన్, లలిత్ కుమార్ పాసి , సతీష్ పాషి, ఉరుసు



రామకృష్ణ, శరత్, కుమార్, నవీన్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

– లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలి

ఇల్లందు అర్బన్, మార్చ్ 28,ప్రభాతవార్త :



కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని టి యు సి ఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. టియుసిఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మార్చి 30న కొత్తగూడెంలో జరుగు నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. శనివారం జిసిసి మున్సిపల్ కార్యాలయంలో కార్మికులను కలిసి విస్తృత ప్రచారం



నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందు తరాల కార్మిక వర్గం పోరాడి రక్త తర్పణ చేసి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టడానికి, కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేయడానికి లేబర్ కోడ్స్ ను తీసుకురావడం దుర్మార్గమన్నారు. లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ రద్దు కోసం, కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ మార్చి 30న కొత్తగూడెంలో జరుగు నిరసన కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా నాయకులు బోళ్ళ సీతారాములు బొల్లి రవి మోటం సంపత్, భాజ్య శీను శ్యామ్, స్వచ్ఛ టాటా మ్యాజిక్ యూనియన్ నాయకులు బండి రాజమ్మ, రాజేష్, సంపత్, స్వప్న,అక్బర్, సాల్మన్ రాజ్, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ప్రశిక్షణ

జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 28: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ప్రశిక్షణ కార్యక్రమాన్ని శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, రవి రాథోడ్, కొణతం లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు కార్యకర్తలకు నాయకత్వ నైపుణ్యాలు, సంస్థ నిర్మాణం, పార్టీ చరిత్ర,



వికాసం, సోషల్ మీడియా వినియోగం, బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిమ్మటూరి రామారావు, బాలకిషన్, రాంబాబు, బాబూలాల్, చరణ్, తెల్లం నరసింహారావు, నవీన్, గోపాలరావు, మహేశ్వరి, నాగమణి పాల్గొన్నారు.

# ఉద్యమకారుల అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

– తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎస్కె జాఫర్

చండ్రుగొండ ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30వ తేదీన అసెంబ్లీ ముట్టడి చేపట్టనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల సంఘం జేఏసి మండల ప్రధాన కార్యదర్శి ఎస్కె జాఫర్ తెలిపారు. శనివారం చండ్రుగొండ మండల కేంద్రంలో ఉద్యమకారులతో కలిసి జాఫర్ పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో ఎంతోమంది ఉద్యమకారులు అలుపెరగని పోరాటాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. సాధించుకున్న రాష్ట్రంలో ఎనిమిదేళ్లుగా ఉద్యమకారుల హక్కుల కోసం పోరాడుతున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ వేస్తామని చెప్పి, మూడేళ్ల కావస్తున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి చొరవ లేదని మండిపడ్డారు. ఉద్యమకారులకు



సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెండింగ్ హామీలను అమలు, ఉద్యమంలో పాల్గొన్న వారికి గుర్తింపు కార్డులు, పెన్షన్లు, ప్రభుత్వ పథకాలలో మొదటి ప్రాధాన్యత, ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. కావున ఉద్యమకారులు పార్టీలకు, సంఘాలకు అతీతంగా ఈనెల 30న జరిగే అసెంబ్లీ ముట్టడిలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యమకారుల సంఘం నాయకులు ఎండి జాకీర్, శ్రీరాం రమేష్, అంచ యాకయ్య, బడికల శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# టీయుసిఐ ఆధ్వర్యంలో పోస్టర్స్ ఆవిష్కరణ

జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 28: ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు ఏదులాపురం గోపాలరావు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిందని అన్నారు. లేబర్ కోడ్ లను నిరసిస్తూ ఈనెల 30వ తేదీన జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో టియుసిఐ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు రాయల సిద్ధు, వీరభద్రం, అరుణ్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.





ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# వైరా రోడ్డు ప్రమాద ప్రదేశాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

– సైన్ బోర్డు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఆదేశం..

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త: వైరాలో జరిగిన రోడ్డు ప్రమాద ప్రదేశాన్ని



పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు.శనివారం వైరాలో రిలయన్స్ ట్రెండ్ వద్ద జరిగిన ఆర్టీసీ బస్సును, లారీ కంటైనర్ ఢీ కొన్న ఘటనలో పలువురు ప్రయాణికులు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే స్పందించిన పోలీసులు క్షతగాత్రులను 108 వాహనంలో హాస్పిటల్ తరలించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. అనంతరం కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వైరాలోని ప్రమాద ప్రదేశాన్ని సందర్శించి ప్రమాదం గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.వెంటనే సైన్ బోర్డు, స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని, స్లిప్ రోడ్డును తక్షణమే సరిచేయమని సంబంధిత అధికారులకు సూచించారు ఆదేశించారు. ప్రభుత్వ 99 రోజుల ఖిప్రజాపాలన ప్రగతి ప్రణాళికఖి కార్యక్రమంలో భాగంగా ఈ వారాన్ని ఖిఅరైవ్ అలైవ్ఖి ప్రచారాన్ని ప్రజల్లో తీసుకెళ్లేందుకు అంకితమైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరుకోవడానికి సురక్షితమైన వాహనం నడపడం చాలా ముఖ్యమని అన్నారు. కుటుంబాలు క్షేమంగా ఉండాలని లక్ష్యంతో చేపట్టిన అరైవ్ అలైవ్ఖి భావనపై దృష్టి పెట్టి ముఖ్యంగా బయటకు వెళ్తున్న తమ భర్తలను, కుమారులను సురక్షితంగా వాహనం నడిపి క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఖమ్మంలో, వివిధ పోలీస్ స్టేషన్లు ఇతర శాఖలతో కలిసి ఖిఅరైవ్ అలైవ్ఖి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ, సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం, గుంతలను పూడ్చడం, చెత్తాచెదారాన్ని తొలగించడం వంటి దిద్దుబాటు చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు.

# సురక్షిత ప్రయాణాలను ప్రోత్సాహించాలనే లక్ష్యం: వన్ టౌన్ ఇన్స్పెక్టర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదాలను తగ్గించి వాహనదారుల సురక్షిత ప్రయాణాలను ప్రోత్సాహించాలనే లక్ష్యంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అరైవ్-అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఖమ్మం టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు. నగరంలోని రైల్వే స్టేషన్ లకారం ట్యాంక్ బండ్ ప్రాంతంలో అరైవ్-అలైవ్ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వన్ టౌన్ పోలీసుల సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... ప్రతి వ్యక్తి సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడమే అరైవ్-అలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం, సేఫ్ అండ్ డిఫెన్సివ్ డ్రైవింగ్ అనుసరించడం ద్వారా ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని పేర్కొన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రజలు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.

## ఏం అచ్చెమ్మ అత్త బాగున్నావా.... మంత్రి తుమ్మల

దమ్మపేట, మార్చి 28 ప్రభాతవార్త:
దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో శనివారం ఉదయం ఆసక్తికరమైన సంఘటన జరిగింది. మంత్రి తుమ్మల బాల్యంలో



తనను ఆమె భుజాలపై వేసు కొని ఆడించిన అచ్చెమ్మ అత్తను చూడగానే అచ్చెమ్మ అత్త బాగున్నావా అని ఆమెను మంత్రి తుమ్మల ఆప్యాయంగా పలకరించారు. అచ్చెమ్మ అత్త ఏమైనా పనిమీద వచ్చావా అని మంత్రి తుమ్మల ఆమెను అడగగా లేదు బాబు నిన్ను చూసి చాలా కాలం అయినది. బాగా చూడాలనిపించింది. అందుకే వచ్చాను అని ఆమె సమాధానం ఇచ్చారు. వీరు ఇద్దరి మధ్య అలనాటి బాల్య విశేషాలు ముచ్చటిస్తూ ఆమెతో మంత్రి తుమ్మల సరదాగా కాసేపు గడిపారు.

## మున్సిపల్ బడ్జెట్ అంచనా కౌన్సిల్ సమావేశం

అశ్వారావుపేట అర్బన్, మార్చి 28 ప్రభాతవార్త:
అశ్వారావుపేట మున్సిపల్ కార్యాలయంలో శనివారం చైర్పర్సన్ జూపల్లి శశికళ అధ్యక్షతన 20262027 ఆర్థిక సంవత్సరం గాను బడ్జెట్ అంచనా




పై కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రూ4.36 కోట్లు అంచనా బడ్జెట్ ను కౌన్సిల్ ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, కమీషనర్ నాగరాజు, ఎఇ సురేష్, శ్రీనివాస్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కట్టపై ముళ్ళ చెట్లు తొలగింపు తొలిగిపోయిన ఇబ్బందులు

కామేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్త తండా, గొల్ల కుంట చెరువు కట్ట పై ఉన్న ముళ్ళ చెట్ల ను శనివారం



తొలగించారు.సర్పంచ్ మా లోత్ కిషన్ ఆధ్వర్యంలో జెసిబి తో తొల గించారు.దీంతో సమస్య పరిష్కారం కావ డంతో రైతులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బానోత్ నాగేశ్వరరావు,గ్రామ పెద్దలు,నా యకులు పాల్గొన్నారు.

## మన హక్కుల సాధనకై మనమే ఉద్యమించాలి

**రాజకీయ పార్టీల కుట్రలను ఛేదించాలి**

**తెగల మధ్య వైరుధ్యాలు సృష్టిస్తే అడ్డుకుంటాం**

**లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి**

**తుడుం దెబ్బ రాష్ట్ర నేత అరుణ్ కుమార్జిల్లా కమిటీ అధ్యక్షులుగా బచ్చలి**

కారేపల్లి మార్చి 28 ప్రభాత వార్త
ఆదివాసీలు నేడు అన్ని రంగాల్లో పాలకుల రాజకీయ విధానాల ఫలితంగా వెనకబడిపోయారని విద్యా ఉపాధి రంగాల్లో మనకు అవకాశాలు లేకుండా పోతున్నాయని మన హక్కుల సాధనకై మనమే ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడిందని తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు మైత్రి అరుణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో శనివారం తుడుం దెబ్బ రాష్ట్ర కోశాధికారి నాయకులు కల్తి ప్రసాద్ అధ్యక్షతన ఆదివాసీ నేతల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న



అరుణ్ కుమార్ మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించేదాకా పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ పరాయికరణ పై యుద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వలసల లంబాడీలకు వ్యతిరేకంగా నిలబడేందుకు వీలుగా ఆదివాసి యువత ముందుకు రావాలన్నారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయ పార్టీలు తెగల మధ్య వైరుధ్యాలను సృష్టించేందుకు చేస్తున్న కుట్రను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు రాజకీయ పార్టీలు ఆదివాసి



సంక్షేమానికి హక్కులకై మద్దతు ఇవ్వకపోవడం విచారకరమన్నారు రాష్ట్రంలో 3000 గ్రామాలు 175 మండల కమిటీలు 18 జిల్లా ఆదివాసి కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా నేతలకు సూచించారు. కొమరం సైన్యం ఏర్పాటుకు సంసిద్ధులు కావాలని యువకులకు పిలుపు ఇచ్చారు. లంబాడీలు ఎస్టీలో కొనసాగుతూ ఉండటం వల్ల అన్ని రంగాల్లో ఆదివాసి బిడ్డలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఆదివాసీల సహనానికి పరీక్ష పెట్టవద్దని హెచ్చరించారు నాపై 73 కేసులు బనాయించారని అయినా ఏ మాత్రం భయపడకుండా ఆదివాసీల హక్కులకై పోరాటాన్ని కొనసాగిస్తానన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరగగా తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులుగా బచ్చలి వెంకటేశ్వర్లను వర్కింగ్ ప్రెసిడెంట్ గా పూణెం శివరాం కోశాధికారిగా కల్తీ రామ్ ప్రసాద్ డివిజన్ అధ్యక్షులు ఉండం శ్రీను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు ఈసం సుధాకర్ ఉపాధ్యక్షులుకోడెం వెంకటేశ్వర్లు వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్తిరాజు కార్యదర్శి ఎస్ లక్ష్మణ్ రావు ఉపాధ్యక్షులు కొడెం రామ్మూర్తి తాటి రామారావు రాష్ట్ర కోశాధికారి కల్తీ ప్రసాద్ ఈసం రాంబాబు పూనం శివరాం ఈ సంభాస్కర్ తాటి రామారావు ఏఎస్పీ నాయకులు వట్టం నాగేశ్వరరావు బుర్ర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పుట్టెడు దుఃఖంలో పదవ తరగతి పరీక్ష రాసిన విద్యార్థి.

నర్సింహులపేట మార్చి 28 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఓ విద్యార్థి పుట్టెడు దుఃఖంలో పదవ తరగతి పరీక్షకు హాజరైయ్యాడు. మండలంలోని పడమటిగూడెం గ్రామానికి చెందిన నూకల శివకృష్ణ మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో శనివారం విద్యార్థి తండ్రి నూకల ఉప్పలయ్య కిడ్నీ సమస్యతో బాధపడుతూ మృతి చెందాడు. తండ్రి మరణానికి గుండెల్లో దాచుకొని గణితం పరీక్షకు హాజరయ్యాడు. పరీక్ష రాసిన అనంతరం గ్రామానికి చేరుకొని తండ్రికి తలకొరివి పెట్టాడు. తండ్రి చావుని దిగమింగుకుని మరి పరీక్ష రాసిన విద్యార్థిని చూసిన పలువురు కాంటతడి పెట్టారు.







## పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ

దమ్మపేట రూరల్ మార్చి 28 ప్రభాతవార్త :
మాజీ వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జునరావు పంచాయతీ కార్మికులకు తన



వివాహ వార్షికోత్సవం సందర్భంగా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం రోజున పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ సంవత్సరం పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో కొయ్యల అచ్యుతరావు, చిన్న శెట్టి సత్యనారాయణ,యార్లగడ్డ బాబు, పానుగంటి చిట్టిబాబు,శ్రీరాములు సత్యనారాయణ, సీనియర్ పాత్రికేయులు సీకే నాగర్జున పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యేలు

దమ్మపేట రూరల్ మార్చి 28 ప్రభాతవార్త :
మండల పరిధిలోని దురదపాడు గ్రామంలో జరుగుతున్న అంకమ్మ తల్లి



తిరునాళ్ల మహోత్సవం లో అశ్వారావుపేట బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చ నాగేశ్వరావు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చ నాగేశ్వరావు లను శాలువా తో సత్కరించారు. కార్యక్రమంలో కాసాని నాగప్రసాద్, లక్ష్మణరావు, వార్తలు గండి సర్పంచ్ కొమరం సుశీల తదితరులు పాల్గొన్నారు.

## గొంది మురళిని సత్కరించిన మాజీ వైస్ ఎంపీపీ

దమ్మపేట రూరల్ మార్చి 28 ప్రభాతవార్త:
దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జ్ కం ఫస్టక్లాస్ జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన గొంది మురళిని కమిటీ సభ్యులను దమ్మపేట మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో యార్లగడ్డ బాబు, పానుగంటి చిట్టిబాబు, శ్రీరాములు సత్యనారాయణ, సి. కె. నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్రీజ

__వైరా టౌన్ మార్చి 28 (ప్రభాతవార్త)__

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు దిద్దుపూడిలో గల డంపింగ్



యార్డ్ స్థలాన్ని శనివారం అదనపు కలెక్టర్ శ్రీజ పరిశీలించారు. స్థానిక ప్రజల నుంచి వస్తున్న అభ్యంతరాలు, సమస్యల గురించి మున్సిపల్ చైర్ పర్సన్ కాపా చంద్రకళ, కమిషనర్ గురులింగం లను అడిగి తెలుసు కున్నారు. యార్డ్ నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం యార్డ్ సంబంధించి పలు సూచనలు చేశారు.

## మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు చేయాలి..

### సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కి వినతి..

__కొణిజర్ల మార్చి 28ప్రభాత వార్త :__

మార్క్ఫెడ్ ద్వారా ఎటువంటి షరతులు లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, కొనిగోలు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కొణిజర్ల మండల నాయకుల బృందం డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దార్ అరుణ కు శనివారం వినతిపత్రం అందించినారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ



సభ్యులు తాళ్లపల్లి కృష్ణ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్న రైతులకు 2400 రూపాయలు మద్దతు దర ప్రకటించినా . అట్టి ప్రకటన నేడు అమలకు నోచుకోకపోవడంతో.. మొక్కజొన్న రైతులు ఆరుగాలం చెమటోడ్చి పంటలు వేసి, అకాల వర్షాలు, తుఫాన్ల దెబ్బలకు నష్టాన్ని చవి చూసినా, అంతో ఇంతో పంట పండి చేతికొచ్చి, చేసిన అప్పులు కట్టుకోవాలన్నా కూడా ప్రభుత్వం నుండి మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ,నేడు రైతులు దళారీల రాజ్యానికి బలయ్యే అవకాశం దాపరించిందనడంలో సందేహం లేదనిపిస్తుంది. రైతుల కష్టంపై ప్రభుత్వం ద్రుష్టిపెట్టి, ఇచ్చిన మద్దతు ధర ప్రకారం ఎటువంటి షరతులు లేకుండా తక్షణమే మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసినారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, బోయినపల్లి శ్రీనివాసరావు, కంపసాటి శివ, చెరుకుమల్లి పురుషోత్తం రావు, ఇలారపు శేషయ్య, తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ముచ్చర్ల సర్పంచ్

__కామేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :__

కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనాన్ని శనివారం పరిశీ లించారు. ఈ సందర్భంగా మెనూ పరిశీ లించారు. విద్యార్థులకు భోజనాన్ని వడ్డిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాల, కిచెన్ పరిసరాలను పరిశుభ్రం గా ఉంచాలని, విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన మంచి ఆహారం అందించా లని కోరారు. బీసీ కాలనీ లో గేట్ వాల్ కు మరమ్మతు పనులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి. అనురాధ, వార్డు సభ్యులు మూడు మ హేందర్, పంచాయతీ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి ఆర్థిక సాయం నిరుపేదలను ఆదుకుంటాం...

__డాక్టర్ కాపా మురళీకృష్ణ__

__వైరా టౌన్ మార్చి 28 (ప్రభాతవార్త)__

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెండో వార్డులో నివసిస్తున్న నిరుపేద మహిళ అయిన ఈర్ల కృష్ణవేణికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఖర్చులు నిమిత్తంరూ 20,000 లను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా మహాలక్ష్మి ్మ అమ్మవారి దేవాలయం దగ్గర ఆమెకు



అందించారు. రూ 10000 లను లయన్స్ సభ్యులు తిరుపతి శ్రీనివాసరావు, రూ 5000 లను వుంద్రు శ్యాంబాబు, రూ 5000 లను డాక్టర్ కాపా మురళీకృష్ణ సహాయం అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ పేదలను నిరుపేదలను ఆదుకోవడంలో లయన్స్ క్లబ్బులు ఎల్లవేళలా ముందు ఉంటాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి మనిషి తన సంపాదనలో సేవా కార్యక్రమాలకు కేటాయించాలని అన్నారు. సేవ ద్వారానే మానసిక సంతృప్తి కలుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు, కోశాధికారి గద్దె నీరజ, జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేంద్రరావు, లయన్స్ సభ్యులు నూకల ప్రసాదరావు, కొల్లా రాంబాబు, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, సుగ్గల మాధవి తదితరులు పాల్గొన్నారు.

## 30న కామేపల్లి సొసైటీ కార్యాలయంలో మహాజనసభ కార్యదర్శి గాదె నాగయ్య

__కామేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:__

కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో ఈనెల 30న ఉదయం 11 గంటలకు పర్సన్ ఇంచార్జ్గుడివాడ మేరీ అధ్యక్షతన మహాజన సభ నిర్వహిస్తున్నట్లు సొసైటీ కార్యదర్శి గాదె నాగయ్య శనివారం తెలిపారు. సభలో రబీ సీజన్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కామేపల్లి, ముచ్చర్ల, మద్దులపల్లి, కొత్త లింగాల సెంటర్లలో నిర్వహించడం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నిర్వహణ, సంఘ వ్యాపార లావాదేవీల పై సమీక్ష, ఎన్పీఏ తగ్గించుట, అంచనా బడ్జెట్ ని ఆమోదించుట జరుగుతుందన్నారు. అదే విధంగా సంఘంలో మరణించిన సభ్యుల వారసులకు వారసత్వ హక్కు కల్పించుట జరుగుతుందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, రైతులు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని ఆయ న కోరారు.









## మినీ స్టేడియంగా ఆట స్థలాన్ని మార్చాలి

### అడిషనల్ కలెక్టర్కు వినతిసింగరేణి సర్పంచ్ మేదరి టోనీ

__కారేపల్లి మార్చి 28 ప్రభాతవార్త__

క్రీడాకారులకు ఆట స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని ఆట స్థలాన్ని మండల క్రీడాకారుల కోసం



మినీ డియంగా అభివృద్ధి చేయాలని సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) అడిషనల్ కలెక్టర్కు వినతి చేశారు. శనివారం కారేపల్లి పర్యటనకు విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ ను ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సర్పంచి కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు కల్పించాల్సిన అవసరాన్ని అడిషనల్ కలెక్టర్కు వివరించారు. దీనిపై అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు పరిశీలించాల్సిందిగా ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో మండల అధికారి ఎంపీఓ రవీంద్ర ప్రసాద్ పి ఆర్ ఏ ఈ గారు టి ఆర్ ఏ రాజశేఖర్ కారేపల్లి పంచాయితీ కార్యదర్శి నెహ్రూ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## వైరా రోడ్డు ప్రమాద ప్రదేశాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్సైన్ బోర్డు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఆదేశం

__వైరా టౌన్ మార్చి 28 (ప్రభాతవార్త)__

వైరాలో జరిగిన రోడ్డు ప్రమాద ప్రదేశాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. శనివారం వైరాలో రిలయన్స్ ట్రెండ్ వద్ద జరిగిన ఆర్టీసీ బస్సు ను, లారీ కంటైనర్ డీ కొన్న ఘటనలో పలువురు ప్రయాణికులు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే స్పందించిన పోలీసులు క్షతగాత్రులను 108 వాహనంలో హాస్పిటల్ తరలించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. అనంతరం కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వైరాలోని ప్రమాద ప్రదేశాన్ని సందర్శించి ప్రమాదం గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే సైన్ బోర్డు, స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని, స్లిప్ రోడ్డును తక్షణమే సరిచేయమని సంబంధిత అధికారులకు సూచించారు ఆదేశించారు. ప్రభుత్వ 99 రోజుల ఖిప్రజాపాలన ప్రగతి ప్రణాళికఖి కార్యక్రమంలో భాగంగా ఈ వారాన్ని ఖిఅరైవ్ అలైవ్ఖి ప్రచారాన్ని ప్రజల్లో తీసుకెళ్లేందుకు అంకితమైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. ప్రతి వ్యక్తి సురక్షి తంగా ఇంటికి చేరుకోవడానికి సురక్షి తమైన వాహనం నడపడం చాలా ముఖ్యమని అన్నారు. కుటుంబాలు క్షేమంగా ఉండాలని లక్ష ్యంతో చేపట్టినఖిఅరైవ్ అలైవ్ఖి భావనపై దృష్టి పెట్టి ముఖ్యంగా బయటకు వెళ్తున్న తమ భర్తలను, కుమారులను సురక్షి తంగా వాహనం నడిపి క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా ఖమ్మంలో, వివిధ పోలీస్ స్టేషన్లు ఇతర శాఖలతో కలిసి ఖిఅరైవ్ అలైవ్ఖి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ, సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం, గుంతలను పూడ్చడం, చెత్తాచెదారాన్ని తొలగించడం వంటి దిద్దుబాటు చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు.



# సింగరేణిలో పెరుగుతున్న రాజకీయ జోక్యం తగ్గించాలి...

- అప్పుల ఊబిలో కూరుకున్న సింగరేణి..
- సత్తుపల్లికి చేరుకున్న సేవ్ సింగరేణి జాత...
- సింగరేణిలో భారీ కుంభకోణాన్ని విచారణ జరిపించాలి...
- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షు, కార్యదర్శులు, సీతారామయ్య, రాజకుమార్...



**సత్తుపల్లి మార్చి 28 ప్రభాతవార్త:**

సింగరేణిలో రోజురోజుకీ రాజకీయ జోక్యం పెరిగిపోవడం వల్ల సింగరేణి అప్పుల ఊబిలో కూరుకుపోయిబయటపడేందుకుసేవ్ సింగరేణిలో బాగంగా కార్మికుల హాక్కుల సాధన, సింగరేణి పరిరక్షణ కోసం ఈ నెల18 నుండి మంచిర్యాల జిల్లా శ్రీరాంపురం ఆర్కే మైన్ నుండి ప్రారంభమైనా ఏఐటీయూసీ ప్రచార జాత శనివారం సత్తుపల్లికి చేరుకుంది. ఈ ప్రచార జాత సత్తుపల్లి సింగరేణి ఏరియాలోని జేవీఆర్ ఓసి, జేవీఆర్ సిహెచ్ పి, కిష్టారం ఓసిల్లో చేరుకుంది. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరులతో ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ లు మాట్లాడుతూ గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలు సింగరేణికి పూర్తి రాజకీయ రంగు పులిమి, నేడు సింగరేణి దివాళా తీసే స్థాయికి తెచ్చారని మండిపడ్డారు. గతంలో సిఎస్ ఆర్ నిధులు రూ.కోటిని నేరుగా ఎమ్మెల్యేలకు అందిస్తే, నేటి ముఖ్యమంత్రి ఏకంగా రూ.3 కోట్లు ఇస్తున్నాడని, సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో ఖర్చు చేయాల్సిన నిధులను, సింగరేణికి అవసరం లేని ప్రాంతాలలో ఖర్చు చేస్తూ పక్కదారి పట్టిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో మెడికల్ బోర్డును యధావిధిగాకొనసాగించాలని మారుపేరు ఉన్న వారిని సొంత పేర్లతో చేస్తానని నాటి సీఎం కేసీఆర్ చెప్పిన జరగలేదని, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పి చేయడం లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మారుపేర్లపై ఉన్నవారిని సొంత పేర్లతో మార్చితే పిల్లల ఉద్యోగాలకు ఇబ్బంది జరగకుండా ఉంటుందన్నారు. మారు పేర్లు ఉన్న కార్మికులు మృతి చెందిన, మెడికల్ అన్ ఫిట్ అయినా, వారి పిల్లలకు దక్కాల్సిన ఉద్యోగం దక్కటం లేదని, తండ్రి ఇంటి పేరు,తండ్రి పేరు మార్పును సాకుగా చూపి ఉద్యోగాలు ఇవ్వడం లేదని సీతారామయ్య, రాజ్ కుమార్లు విచారం వ్యక్తం చేశారు. డిస్మిస్ అయిన కార్మికులకు మరల అవకాశం కల్పించాలని, కార్మికుల సొంత ఇంటి కల అమలు చేస్తానని స్ట్రక్చర్స్ మావేశంలో అంగీకరించారని, కానీ సమస్యకు పరిష్కారం దొరకలేదని తక్షణమే కార్మికుల సొంతింటి కలను నిజంచేయాలన్నారు.అలవేన్స్ లపై ఇన్కంటాక్స్ 10 ఏండ్లుగా సింగరేణి కార్మికులకు చెల్లించకుండా అధికారులకు మాత్రమే చెలిస్తుందని, సింగరేణి నుండి బొగ్గు, విద్యుత్ ను వాడుకున్న ప్రభుత్వం సుమారు 51వేల కోట్లు బకాయి ఉందని, డబ్బులు ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని వారు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతి పనికి సింగరేణి నిధులు వాడటం వల్ల ప్రభుత్వం తీరుకు సింగరేణి దివాలా తీసేస్థాయికి చేరిందన్నారు. కార్మికుల జీతాలు ఇవ్వడానికి అప్పులు తేవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ముఖ్యమంత్రి ఆడిన ఫుట్ బాల్ మ్యాచ్ కి కూడా సింగరేణి నిధులు ఖర్చు చేశారని, చివరకి నియోజకవర్గాల్లో జరిగిన జాబ్ మేళాలకు సైతం సింగరేణిసిబ్బంది,అధికారులను వాడుకోవటంతో పాటు నిధులు కూడా సింగరేణివే వాడుకోవటం ఏమిటని విమర్శించారు. సింగరేణిలో బారీ కుంభకోణం జరిగిందని సమగ్ర విచారణ జరిపి నిగ్గు తేల్చాలని వారుడిమాండ్ చేశారు. అనుభవం లేని వారికి సి అండ్ ఎండి పదవులు కట్టబెట్టడంతో వాళ్లు కృతజ్ఞతగా సింగరేణి, నాయకుల కాళ్ళ ముందు పెట్టి అభాసుపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రులు చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డిలు మరిటోరియం ప్రకటించి సింగరేణి ఆదుకుంటే, నేటి తెలంగాణ ముఖ్యమంత్రులు సింగరేణి దోచుకుంటూ, దాచుకుంటున్నారన్నారు అని వారు విమర్శించారు.కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ అలవెన్స్ ఇస్తున్నారని , సింగరేణిలో అమలు కావడం లేదని, 14, 15 సంవత్సరాల నుండి మినిమం వేజెస్ పెరగలేదని,సింగరేణిలో జరుగుతున్న భారీ కుంభకోణాలపై విచారణ జరిపించాలని, ఎక్స్పోజివ్ కాంట్రాక్ట్ 500 కోట్లు పెంచి వేసిన వారికి కాంట్రాక్ట్ ఇవ్వాలని అందుకు సంబంధించిన ఫైల్ పై సంతకం చేయాలని మంత్రులు ఆదేశిస్తే డైరెక్టర్లు సంతకం చేయనందుకు ఒకరిని డైరెక్టర్ నుండి జీఎం గా రివర్స్ చేశారని మరో డైరెక్టర్ మంత్రుల తీరు నచ్చక తనే రాజీనామా చేశారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కొందరు అధికారులు స్వార్ధ రాజకీయాల కోసం సింగరేణి బ్రష్టు పట్టిస్తున్నారని సేవ్ సింగరేణిలో భాగంగా ఈనెల 30న కొత్తగూడెంలోని హెడ్ ఆఫీస్ వద్ద వంటావార్పు కార్యక్రమాన్నిప్రారంభిస్తామని, అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు చేసి సింగరేణి రక్షి స్తామన్నారు.ప్రతిదానిని లెక్కలతో సహా కక్కిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, వైవి రావు, సెంట్రల్ సెక్రెటరీ వీరస్వామి, బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ దార భీమయ్య, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సూర్యప్రకాశ్, నరసింహారావు, భరణి, ప్రసాదు,తదితర ఏఐటీయూసీనాయకులుసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, ఏఐటీయూసీ నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, తడికమళ్ళ యోబు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో ఏఐటియుసి నాయకులు ర్యాలీ...

- సత్తుపల్లికి చేరుకున్న సింగరేణి సేవ్ జాత..

**సత్తుపల్లి మార్చి 28 ప్రభాతవార్త:**





రాష్ట్రంలో సింగరేణి పరిస్థితి ఆందోళన కారణంగా ఉందని సింగరేణి నీ రక్షి ంచుకోవడం కోసం ఏఐటియుసి ఆధ్వర్యంలో సేవ్ సింగరేణి జాత కార్యక్రమాన్ని ఈనెల 18వ తారీఖు నుంచి మంచిర్యాల జిల్లా శ్రీరాంపురం మైన్ నుండి ప్రారంభమైన జాత శనివారం సత్తుపల్లి కి చేరుకుంది. ఈ జాతాలో అగ్రభాగాన ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజకుమారులు ఆ సంఘం ప్రముఖులు హాజరు కాగా సత్తుపల్లి సింగరేణి ఏరియాలోని జేవిఆర్ఓసి, జేవిఆర్ సిహెచ్ పి, కిష్టారం ఓసి మైన్స్ లో శనివారం కార్మికులతో గేటు మీటింగులు నిర్వహించారు. అనంతరం జేవిఆర్ఓసి నుంచి పివిఎన్ఆర్ సింగరేణి కాలనీ, పాత సెంటర్ మీదగా సత్తుపల్లి ప్రధాన రహదారికి భారీ మోటర్ సైకిల్ ర్యాలీలతో ఏఐటియుసి నాయకులు చేరుకున్నారు. ఈ ర్యాలీలో సేవ్ సింగరేణి, కార్మికుల హక్కులు కాపాడాలి, కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలి, తదితర డిమాండ్లతో ఏఐటీయూసీ నాయకులు కార్మికులు నినాదాలతో మోటార్ సైకిల్స్ తో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ఏఐటియుసి సింగరేణి కాంగ్రెస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, వాసిరెడ్డి సీతారామయ్య, రాజకుమారులు,అగ్రభాగాన నిలవగా, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు వీరభద్రయ్య, ముసుగే సమ్మయ్య, వైవి రావు, సెంట్రల్ సెక్రటరీ వీరస్వామి, బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ దార భీమయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సూర్యప్రకాష్,నరసింహారావు, భరణి, ప్రసాదు, తదితర ఏఐటియుసి నాయకులు సిపిఐ కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, నిమ్మటూరు రామకృష్ణ, తడికి మల్ల యోబు ,తదితరులు పాల్గొన్నారు.

## దయనీయంగా మారిన భారత్ గ్యాస్ వినియోగదారుల పరిస్థితి

**కల్లూరు, మార్చి 28, ప్రభాతవార్త:**

కల్లూరు మండలంలో భారత్ గ్యాస్ వినియోగదారుల పరిస్థితి దయనీయంగా మారింది. ఇండియన్ హెచ్పి గ్యాస్ వినియోదారులకి పట్ట పగలే చుక్కలు కనపడుతున్నా యి. మండలంలో ఇండియన్ హెచ్.పీ గ్యాస్ వినియోగదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు.



కొత్త గ్యాస్ కనెక్షన్లు సంగతి ఊసే లేదు. దీనికి కారణం ఎవరు గతంలో 450 గ్యాస్ బండ ఇప్పుడు నరేంద్ర మోడీ తీసుకొచ్చిన విధానం కి ఇప్పుడు రూ. 950 నుంచి రూ. 2000 అమ్ముతున్నారు. రాష్ట్రాలలో ప్రజలకి నానా ఇబ్బందులు తప్పట్లేదు.




## సత్తుపల్లి మున్సిపల్ వార్షిక బడ్జెట్ రూ.65 కోట్ల 35 లక్షలు...

- మున్సిపాలిటీ వార్షిక ఖర్చులు 65 కోట్ల 15 లక్షలు...
- మిగులు బడ్జెట్ 20 లక్షలు...
- బడ్జెట్ ప్రవేశపెట్టిన మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ పాషా..

**సత్తుపల్లి మార్చి 28 ప్రభాతవార్త:**




సత్తుపల్లి మున్సిపాలిటీకి నూతన పాలకవర్గం ఏర్పాటు అయిన తర్వాత తొలిసారిగా మున్సిపాలిటీలోని శనివారం మున్సిపల్ కమిషనర్ కే నరసింహ ఆధ్వర్యంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ భాష 2026 27 సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ను ప్రవేశపెట్టారు. ఈ వార్షిక బడ్జెట్లో ఈ ఏడాది అన్ని రకాల అంచనా ఆదాయాలు రూ 65 కోట్ల 35 లక్షలు కాగా, అన్ని రకాల అంచనా ఖర్చులు రూ 65 కోట్ల 15 లక్షల రూపాయలు ఫోను రూ 20 లక్షలు రూపాయలు మిగులు బడ్జెట్ గా ఉందని పాలకవర్గ సమావేశంలో బడ్జెట్ను ప్రవేశపెట్టారు. 2026 27 సంవత్సరానికిసాధారణ అంచనా ఆదాయాలు ఇంటి పన్నుల, స్టాంపు డ్యూటీలు, తదితర వాటి రూపేనా ఆరు కోట్ల 60 లక్షలు, రూపాయలు, నాన్ టాక్స్ ల రూపేన, భవనాలు షాపింగ్ కాంప్లెక్స్, అద్దెలు, సర్టిఫికెట్స్ రూపేనా, వ్యాపార లైసెన్సులు, భవన నిర్మాణం అనుమతులు, ఇంజనీరింగ్ విభాగాల టెండర్లు, తదితర వాటిపై అంచనా ఆదాయాలు ఐదు కోట్ల 34 లక్షల రూపాయలు కాగా, కేంద్ర, రాష్ట్ర అంచనా గ్రాంట్లు విడుదల 53 కోట్ల రూపాయలు చొప్పున, అంచనా ఆదాయాలు 65 కోట్ల 35 లక్షల రూపాయలు కాగా, అంచనా ఆదాయ వ్యయం ఖర్చులు చెల్లించవలసిన వ్యయం సిబ్బంది జీతాలు, చార్జీలు పారిశుధ్యం, తదితర వాటిపై ఎనిమిది కోట్ల ఏడు లక్షలు, సాధారణ పరిపాలన నీళ్ల మరమ్మతులు, ఆఫీస్ మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ పనులు ,అత్యవసర పనులకి కోటి 29 లక్షలు, ప్రభుత్వం నుండి వచ్చిన అంచనా గ్రాంట్ ఖర్చులు గ్రీన్ ఫీల్డ్ మొక్కలుకి ఖర్చు, 86 లక్షలు, ప్రజల నిత్యవసర సౌకర్యాలు ఖర్చు లక్ష రూపాయలు, వార్డులు వారీగా పనులకు ఖర్చులు కోటి 69 లక్షలు, మొత్తం రెండు కోట్ల 56 లక్షలు కాగా, అభివృద్ధి పనులకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన నిధులు నుండి చేపట్టే పనులకు అంచనా ఖర్చు 53 కోట్ల 30 లక్షలు గా సమావేశంలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఏడాది ఆదాయ, వ్యయాలు ఫోను మున్సిపాలిటీకి రూ 20 లక్షల రూపాయలు మిగులు బడ్జెట్ గా పాలకవర్గ సమావేశంలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు సిబ్బంది పాల్గొన్నారు.

**- ప్రజల అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా బడ్జెట్... చైర్ పర్సన్..**

ప్రజల అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా 2026 27 ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ను రూపొందించామని మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా అన్నారు. మున్సిపల్ కమిషనర్ కే నరసింహ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మున్సిపల్ వార్షిక బడ్జెట్ సమావేశంలో అకౌంట్స్ అధికారిని యనమల సుజాత ఏర్పాటు చేసిన ఆదాయ, వ్యయం,అంచనా బడ్జెట్ సమావేశంలో ప్రవేశ పెట్టడం జరిగిందని, అన్నివార్డులోసమస్యలను ,పారిశుద్ధ్య కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెట్ తయారు చేసామని చైర్ పర్సన్ రెహానా కమల్ భాష అన్నారు.



## తహసీల్దార్ సైదులకు సాదర స్వాగతం.

**.కూసుమంచి, మార్చి 29 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండల నూతన తహసీల్దార్ గా బదిలీపై వచ్చిన



సైదులుకు మండల ఆర్ఐలు రాము, జ్యోతి, మండల సర్వేయర్ వెంకట్, కార్యాలయం సిబ్బంది మురళి, ఏఎస్వోలు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సిబ్బంది అందరితో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు. ప్రభుత్వం విధివిధానాలను తూచా తప్పకుండా సమస్యల పరిష్కారమే పరమావధిగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దార్ ను కలిసిన జీపీవోలు..

**కూసుమంచి, మార్చి 29 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండల నూతన తహసీల్దార్ గా శనివారం బాధ్యతలు చేపట్టిన సైదులును మండలంలో విధులు నిర్వహిస్తున్న జీపీవోలు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సైదులు మాట్లాడుతూ



జీపీవోలు, ఇతర సిబ్బంది అందరం కలిసి కట్టుగా మండల అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన రెవిన్యూ సేవలు అందించడానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా తహసీల్దార్ పేర్కొన్నారు. ప్రభుత్వ విధివిధానాలను తూచా తప్పకుండా సమస్యల పరిష్కారమే పరమావధిగా పనిచేస్తామన్నారు. తహసీల్దార్ ను కలిసిన వారిలో జీపీవోలు అంగోతు ఉపేందర్, వస్రం, అజీజ్, బాలాజీ, ఇందిర, ఖాదర్, వీరబాబు, శ్రీనివాసరావు, మాధవరావు, జిల్ల రమణ, ఘోష్, టీ శ్రీనివాసరావు, నవాబ్, సుధాకర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం

**నేలకొండపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చెరువు మాదారం గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపు విజయవంతమైంది. ఈ వైద్య శిభిరాన్ని చెరువుమాదారం గ్రామ సర్పంచ్ అమరగాని యల్లయ్య ప్రారంభించారు. ఈ శిభిరంలో మొత్తం 259 మంది రోగులను పరీక్షి ంచి 8 మందిని మెరుగైన వైద్య కోసం ఖమ్మం ఏరియా హాస్పిటల్ కు పంపించారు. ఈ వైద్య శిభిరంలో రోగులకు ప్రముఖ వైద్య నిపుణులు జనరల్ మెడిసిన్ డాక్టర్ సునీల్, స్త్రీ ప్రత్యేక వైద్య నిపుణులు, డాక్టర్ సూర్య శారద, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పాషా, నేత్ర వైద్య నిపు ణులు డాక్టర్ పావని, దంత వైద్య నిపుణులు డాక్టర్ రాణి, ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ రుష్మిత రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్ర మంలో నేలకొండపల్లి ఎంపీడీవో యం. యర్రయ్య, చెరువుమాదారం పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ ఆర్. శ్రావణ్ కుమార్, గ్రామ పంచాయతీ కార్య దర్శి భాషా, స్థానిక వైద్యాధికారులు డాక్టర్ ఎండి. సన, డాక్టర్ ఎన్. నాగ మణి, డాక్టర్ బి.మాధవి సిహెచ్ఓ పి.శాంతిరాణి, హెచ్.ఈ.ఓ లు వీరన్న, చంద్రశేఖర్, నర్సింగ్ ఆఫీసర్ మార్తమ్మ, ఫార్మసిస్ట్ జోష్ణ, ల్యాబ్ టెక్నీషి యన్ ఈగా అనిల్ కుమార్, నర్సింగ్ ఆఫీసర్స్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉత్తమ పంచాయతీలుగా తీర్చిదిద్దాలి..

**వార్డు సభ్యుల శిక్షణ ముగింపు**

**సందర్భంగా ఎంపీవో రాజారావుధ్రువపత్రాలు అందజేసిన అధికారులు**

**కూసుమంచి, మార్చి 29 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలంలోని గట్టుసింగారం రైతువేదికలో వార్డు సభ్యులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో రెండవ బ్యాచ్ శిక్షణ శనివారంతో ముగిసినట్లు ఎంపీవో రాజారావు తెలిపారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో రెండవ బ్యాచ్ వార్డు సభ్యులందరినీ ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తీసుకున్న శిక్షణ గ్రామాలలో ఆదర్శవంతంగా పాలన సాగేందుకు ఉపయోగపడాలని, పారిశుధ్యం నిర్వహణ, నర్సరీల నిర్వహణ, తదితర ప్రజారోగ్య కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించుకుని గ్రామాలను ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ప్రతి వార్డు సభ్యుడు తమతమ వార్డులలో సమస్యలు అధికారుల గమనంలో ఉంచి ఆ



సమస్యలు పరిష్కారం అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అప్పుడు ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఆవిధంగా ప్రతిఒక్కరు పొందిన శిక్షణను ప్రజాజీవితాని అనువయించుకుని పాలనలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి సభ్యుడు పంచాయతీ రాజ్ చట్టం గురించిన అవగాహన కలిగి ఉంటేనే ప్రగతి సాధ్యమని తలచి ఈ శిక్షణ ఇస్తుందని, అందుకు సహకరించిన అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ శిక్షణకు టీవోటీలుగా వ్యవహరించిన గట్టుసింగారం పంచాయతీ సెక్రటరీ ఉపేందర్, జీళ్లచెరువు సెక్రటరీ రాజేష్, వేరే మండలంనుంచి కేటాయించబడిన రామక్రిష్ణను ప్రత్యేకంగా ఎంపీవో అభినందించారు. కార్యక్రమంలో శిక్షణపొందిన 14గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది,పాల్గొన్నారు.

## నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు బదిలీ

**నేలకొండపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి మండ తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు సింగరేణి మండల తహసీల్దారుగా బదిలీ అయ్యారు. ఖమ్మం రూరల్ మండలం తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న పి.రాంప్రసాద్ నేలకొండపల్లి మండల తహసీల్దారుగా బదిలీ పై రానున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ నుండి బదిలీ అయి వెళ్తున్న మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు పై పలు ఆరోపణల ఫిర్యాదులు దండిగా వినిపిస్తు



న్నాయి. మండల తహసీల్దార్ కార్యాలయం లోని అధికారులు, సిబ్బందితో సమన్వయం లేకపోవడం, ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం, మండల తహసీల్దార్ కార్యాలయంలో ఖిమధ్యవర్తులఖి ప్రమేయం అధికం కావడంతో అధికార పార్టీకి చెందిన నాయకులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం దరిమిలా ఇక్కడి మండల తహసీల్దార్ బదిలీ అయ్యారనే ప్రచారాలు విస్తృతంగా వినిపిస్తున్నాయి. మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు బదిలీ కావడం పట్ల వివిధ వర్గాల ప్రజలు, పలు రాజకీయ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బావిలో పూడికతీత పనులను పరిశీలించిన బర్లగూడెం సర్పంచ్ కిషన్

**కామేపల్లి,మార్చి 28 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం బర్లగూడెం పంచా యతీ పరిధిలోని కొండ రెడ్డి చెరువు లోని బావిలో నిర్వహిస్తున్న పూడికతీత పనుల ను సర్పంచ్ మాలోత్ కిషన్ శనివారం పరిశీలించారు.వేసవికాలం దృష్ట్యా ప్రజ లు తాగునీటికి ఇబ్బందులకు గురికాకుం డా ఉండేందుకు గాను ముందు జాగ్రత్త చర్యగా పూడిక తీత పనులను,మరమ్మ త్తు పనులను నిర్వహిస్తున్నట్లు ఈ సంద ర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మూడ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు బానోతు సాయి కుమార్,మాలో త్ అశోక్,బానోతు నాగేశ్వరరావు,ఇస్లావ త్ శ్రావణి,గ్రామ పెద్దలు బానోత్ రాజ్ కుమార్,భుక్య శంకర్,బానోత్ రవీందర్, ఇస్లావత్ రాందాస్ పాల్గొన్నా రు.








## నిరుద్యోగుల హామీలు నెరవేర్చాలి

**ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి డిమాండ్**

**నేలకొండపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డిడిమాండ్ చేశారు. శనివారం నేలకొండపల్లి లోనికర్నాటి కృష్ణయ్య భవనం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, నిరుద్యోగులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ఏటా 2 లక్షల



ఉద్యోగాల భర్తీ చేస్తామని, నెలకు రూ.4వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, ఇప్పటివరకు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం నిరుద్యోగ యువతను వంచించడమేనని ఆయన విమర్శించారు.నిరుద్యోగ యువత ఎంతో కాలంగా వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న జాబ్ క్యాలెండర్ ను ఎందుకు విడుదల చేయడం లేదో ప్రభుత్వం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి వీడి నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు మల్లెబోయిన ఉపేందర్, మండల కార్యదర్శి పాలపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న డాక్టర్లను ఘనంగా సన్మానించిన రాయల లక్ష్మయ్య

**కామేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త:**

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడేళ్ల పాటు బాధ్యతాయు తంగా సమర్థవంతంగా విధులు నిర్వ హించి రోగులు,



ప్రజలకు విశిష్ట వైద్య సేవ లు అందించి డాక్టర్ల వృత్తికే డాక్టర్లు నెల్లూరి చందన, డాక్టర్ గుంపుల శిరీష వన్నె తెచ్చి ఆదర్శంగా నిలిచారని కామేపల్లి మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య అన్నారు.ఇరువురు వైద్య అధి కారులు చందన,శిరీష ఉన్నత వైద్యంలో స్థానం సంపాదించి బదిలీ పై వెళ్తున్న సందర్భంగా శనివారం ఆయన వారినిశాలువాతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడటం జరిగింది.వైద్య సేవలను,అంకిత భావాన్ని కొనియాడారు. పీజీలో సీటు సాధించినందుకు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



# అందుబాటులోకి భద్రగిరి మార్ట్...!

**-ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్**

**-హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

భద్రాచలం, ప్రభాతవార్త :



స్థానికుల ప్రయోజనార్థం ఎంతో దూర దృష్టితో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ కృషి తో ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. శనివారం ఈ మార్టును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్ట్ లోని అటవీ ఉత్పత్తులను గవర్నర్ పరిశీలించారు. ప్రజా ఉపయోగకర అనేక అటవీ వస్తువులను ఈ మార్ట్ లో అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని, ఇవి ప్రజలకు ఎంతగానో ఉపకరిస్తాయని ఇందుకు కృషి చేసిన ఐటీడీఏ పీఓ బి.రాహుల్ ని గవర్నర్ ఈ సందర్భంగా అభినందించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన ఉత్పత్తులకు విస్తృత మార్కెట్‌ను కల్పించడంతోపాటు స్థానిక గిరిజన కుటుంబాలకు ఆర్థిక బలాన్ని అందించే సదాశయంతో ఏర్పాటు చేసిన ఈ మార్టును స్థానికులు



సద్వినియోగం చేసుకోవాలని, ఇప్పటికే ట్రైబల్ మ్యూజియం వంటి వినూత్న కార్యక్రమాలతో గుర్తింపు పొందిన పిఓ రాహుల్ భద్రగిరి మార్ట్ అందుబాటులోకి తేవడంతో మరో మైల్ రాయిగా నిలుస్తుందని, గిరిజనుల సాంప్రదాయ ఉత్పత్తులు, వారి ప్రతిభకు సరైన గుర్తింపు ఇవ్వడం, అలాగే వారి జీవనోపాధిని మెరుగుపరచడం లక్ష్యంగా ఈ మార్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, భద్రాచలం ప్రజలు గిరిజన ఉత్పత్తులను కొనుగోలు చేసి, గిరిజన ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు, గిరిజన రైతులకు ఆర్థికంగా చేయూత అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్,భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ మరియు ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**– మంత్రి పొన్నం ప్రభాకర్**

**– ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం జిల్లాల ప్రజా ప్రతినిధుల ముఖాముఖి సమావేశంలో మంత్రి పొన్నం**



**ఖమ్మం మార్చి 28, ప్రభాతవార్త:** మహా లక్ష్మీ ్మ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండడంతో నియోజకవర్గాల వారిగా కావాల్సిన మౌలిక సదుపాయాలు, కొత్త బస్సులు, బస్ స్టేషన్ ల అభివృద్ధి , కొత్త రూట్లు,బస్ డిపో ల అవసరాల పై మూడు రోజులుగా ఉమ్మడి జిల్లాల ప్రజా ప్రతినిధులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులతో కలిసి ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తున్నారు. మూడవ రోజు అదిలాబాద్ , కరీంనగర్ , ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులతో అసెంబ్లీ కమిటీ హాల్ 1 లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.అశ్వారావుపేట లో కవడిగుండ్ల,గుమ్మడవల్లి కి దశాబ్ద కాలం తర్వాత బస్సులు రావడంపట్ల ఎమ్మెల్యే ఆది నారాయణ సంతోషాన్ని వ్యక్తం చేశారు. దమ్మపేట బస్ స్టేషన్ శిథిలావస్థ లో ఉండడంతో దానిని 60 లక్షలు మంజూరయ్యాయనీ త్వరగా పనులు ప్రారంభించాలని కోరారు. భద్రాచలం వెళ్లడానికి విజయవాడ కొత్తగూడెం నుండి కాకుండా ఆల్టర్నేటివ్ రూట్ లో బస్సులు నడపాలని సూచించారు. పినపాక నియోజకవర్గంలో గుండారం మండలంలో రాష్ట్రంలోనే అత్యంత మారుమూల ప్రాంతమని అక్కడ మధ్యాహ్నం సమయంలో అదనంగా బస్సులు నడపాలని కోరారు. మణుగూరు సింగరేణి ప్రాంతంలో లక్ష జనాభా ఉందని అక్కడ బస్ డిపో కి అదనంగా బస్సులు కావాలని కోరారు. నియోజకవర్గం లో అదనంగా బస్సులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఇల్లందు నియోజకవర్గంలో అదనంగా బస్సులు నడపాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. వైరా నియోజకవర్గం నాలుగు రాష్ట్రాలకు సరిహద్దుల్లో ఉందని అదనంగా బస్సులు వేయాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కోరారు.మూడు రోజులుగా ఉమ్మడి జిల్లాల వారిగా మంత్రులు ,ఎమ్మెల్యేలు ఇచ్చిన వినతులు స్వీకరించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అన్ని జిల్లాలో నియోజకవర్గాల వారిగా ఆర్టీసీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని బస్ స్టేషన్లలో టాయిలెట్స్ , మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. బస్ స్టేషన్ అభివృద్ధిలో ఆర్టీసీ తో ఎమ్మెల్యేలు తమ ఫండ్స్ ద్వారా సహకరించాలని కోరారు. కొత్త వస్తున్న బస్సులు ఎక్కడెక్కడ అవసరాలు ఉన్నాయి అక్కడకి పంపిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా కొత్త రూటులో బస్సులు పంపించడానికి యాక్షన్ ప్లాన్స్ సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రజా ప్రతినిధులతో లు ఆర్టీసీ అధికారులు ప్రజాసంబంధాలు కలిగి ఉండాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆర్టీసీ అధికారుల నిరక్ష ్యం వహిస్తే ఆ చర్యలు తప్పవని హెచ్చరించారు. సమీక్షా సమావేశంలో కరీంనగర్ ఆదిలాబాద్ , ఖమ్మం ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, డా,, సంజయ్ కుమార్,కౌశిక్ రెడ్డి ,మేడిపల్లి సత్యం, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, విజయ రమణ రావు , వెడ్మా బొజ్జు,కోవా లక్ష్మీ ్మ ,అనిల్ జాదవ్ , రామారావు పటేల్ ,పాల్వాయి హరీష్ బాబు ,పాయం వెంకటేశ్వర్లు ,రాందాస్ నాయక్ , జారే ఆది నారాయణ, కోరం కనకయ్య ,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడి లు , ఆర్ఎం లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం విజయవంతంగా నిర్వహించాం

**- కృషి చేసిన జిల్లా యంత్రాంగాన్ని అభినందిస్తున్నా**

**- రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు**



**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలంలో రెండు రోజులు పాటు జరిగిన శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు విజయవంతంగా నిర్వహించారని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. స్వామివారి వేడుకలు అత్యంత వైభోగంగా నిర్వహించుటలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పోటీపడి వారికి అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు.సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చినప్పటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సౌకర్యాలు కల్పించారని ఆయన తెలిపారు. మహోత్సవ వేడుకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసిన పాత్రికేయులను ఆయన అభినందించారు. వేడుకలు తిలకించేందుకు దేవస్థానం ఆన్లైన్ ద్వారా ప్రత్యేకంగా టికెట్ విక్రయాలుకు చేపట్టిన చర్యలను ఆయన అభినందించారు. స్వామివారి వేడుకలు వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించామని భద్రాచలం రాలేని భక్తులు ప్రపంచ వ్యాప్తంగా టివిలు, సోషల్ మీడియా ద్వారా వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారని అన్నారు. ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాలు తలంబ్రాలు ఆనవాయితీగా వస్తున్నదని, ఆ క్రమంలోనే సీతారాముల కల్యాణం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి,మహా పట్టాభిషేకం వేడుకలకు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని, ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలాగే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో జిల్లా యంత్రాంగం పనిచేసి వేడుకలను విజయవంతం చేశారని అన్నారు. శ్రీరామనవమి రోజున కళ్యాణం ముగిసిన తదుపరి భద్రాచలంలో 80 తలంబ్రాలు కౌంటర్లు ఏర్పాటు ద్వారా అలాగే ఆర్టీసీ బస్సులలో భక్తులకు ఉచితంగా పంపిణీ చేశామని అన్నారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న స్వామి వారి తలంబ్రాలు కొరియర్, పోస్టల్, కార్గో ద్వారా పొందేందుకు దేవస్థానం భక్తులకు అవకాశం కల్పించారని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. భద్రాద్రి వచ్చిన భక్తులుకు స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున సేవలు అందించి మంచినీళ్లు, మజ్జిగ, అన్నదానం చేసారని వారి సేవలను కొనియాడారు.

# వెలుగుమట్లలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు

**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**- ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదల సంక్షేమానికి ప్రాధాన్యం**

**- విద్యుత్, త్రాగునీటి సదుపాయాల పనులు పూర్తి**

**- లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలి**

**- వెలుగుమట్ల భూదాన్ భూముల్లో అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం మార్చి 28, ప్రభాతవార్త:** వెలుగుమట్ల భూదాన్ భూముల్లో లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలతో కూడిన మోడల్ కాలనీగా అభివృద్ధి చేసి పేదలకు గౌరవప్రదమైన జీవన వాతావరణం కల్పిస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ మ్యాప్ ద్వారా వివరిస్తూ కాలనీలో ఇప్పటికే విద్యుత్ స్తంభాల ఏర్పాటు, వీధి దీపాల పనులు పూర్తి అయ్యాయని, వాటర్ ట్యాంక్ నుండి ఇంటింటికీ త్రాగునీటి పైప్‌లైన్ అనుసంధానం జరుగిందని తెలిపారు. అలాగే అంతర్గత రోడ్ల నిర్మాణం, రవాణా సౌకర్యం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజల మౌలిక అవసరాలను ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి కుటుంబానికి త్రాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి సదుపాయాలు సమగ్రంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో పేదలు మౌలిక సదుపాయాల కొరతతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇందిరమ్మ ప్రభుత్వంలో ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నాణ్యమైన గృహ నిర్మాణం పూర్తి చేయించడమే లక్ష ్యమని అన్నారు.వెలుగుమట్ల కాలనీలో విద్యుత్, త్రాగునీరు, రోడ్లు, కాలువలు, పారిశుద్ధ్య వ్యవస్థ వంటి అన్ని సదుపాయాలు సమగ్రంగా ఏర్పాటు చేసి ఆదర్శవంతమైన నివాస ప్రాంతంగా తీర్చిదిద్దుతామని మంత్రి స్పష్టం చేశారు. కాలనీలో స్కూల్, కమ్యూనిటీ హాల్, పార్క్ వంటి సామాజిక వసతులను కూడా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అంతర్గత రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. నెలలోపు డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేయాలని, వర్షాకాలం కాలనీలో నీటి నిలువ సమస్యలు ఉండకూడదని మంత్రి ఆదేశించారు. హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసుకోవాలని మంత్రి సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసి మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేస్తూ, నిర్దేశిత గడువులోనే అన్ని పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, ఆర్ బీ ఎస్ఈ యాకుబ్, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్లు డి. జయచందర్, సైదులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇల్లు

**కారేపల్లి మార్చి 28 ప్రభాతవార్త**

సింగరేణి మండలం రావోజి తండ గ్రామపంచాయతీలో, ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన ఇల్లు నిర్మాణాన్ని లబ్ధిదారులు పూర్తి చేశారు.



ఇంటి నిర్మాణం పూర్తి కావడంతో శనివారం ఫైనల్ పేమెంట్ కోసం పంచాయతీ కార్యదర్శి సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలు నాయక్ పంచాయితీ కార్యదర్శి అనిల్ కుమార్లు మాట్లాడుతూ పంచాయతీలో ఇందిరమ్మ ఇల్లు ఇల్లు మంజూరైన, లబ్ధిదారులు, త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని, సూచించారు. మార్చి నెలాఖరులోపు మిగతా లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకుని ఫైనల్ అమోంట్ పొందాలన్నారు. కొంతమంది లబ్ధిదారులు కొన్ని బిల్లులు తమ ఎకౌంట్లో వచ్చిన తర్వాత నిర్మాణ పనులలో జాప్యం చేస్తున్నారని అన్నారు. ఏప్రిల్ నెలలో ఎంతమంది లబ్ధిదారులకు అవకాశం కల్పించేలా ప్రస్తుతం మంజూరైన లబ్ధిదారులు ఇంటి పనుల పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో, వార్డు మెంబర్ బద్రు, లబ్ధిదారులు బద్రు మల్టీ పర్పస్ సిబ్బంది శ్రీను రాజు పాల్గొన్నారు.

## నిర్భయంగా విద్యార్థులు పరీక్షలు రాయండి

**కారేపల్లి మార్చి 28 ప్రభాతవార్త**

విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా నిర్భయంగాపరీక్షలు రాయాలని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ సూచించారు. పదవ తరగతి



పరీక్షా కేంద్రాలను శనివారం ఆకస్మికంగా సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ అక్కడి మైదానాన్ని క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. బాలుర వసతి గృహ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి, తగిన చర్యలు చేపట్టాలని ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంపీఓలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేంద్రప్రసాద్, పీఆర్ ఏఈ రాజశేఖర్, స్థానిక సర్పంచ్ మేదరి టోనీ ప్రతాప్ పంచాయతీ కార్యదర్శి, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## నాట్లు ముందు రైతు బంధు ఏసింది బి ఆర్ ఎస్ పార్టీ : పెద్ది

**కొత్తగూడ మార్చి 28 ప్రభాతవార్త :**

రైతు నాట్లు వేసి ముందే రైతు బంధు వేసిన పార్టీ బీ ఆర్ ఎస్ ఎన్నికల ముద్దు రైతు బంధు వేసింది కాంగ్రెస్ పార్టీ అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గాంధీనగర్‌లో జిల్లా నాయకుడు ఈసం సమ్మయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై, ముఖ్యంగా రైతు సంక్షేమం మరియు బడ్జెట్ కేటాయింపులపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాకముందు మేనిఫెస్టోలో, పోస్టర్లలో ఏవైతే హామీలు ఇచ్చారో, వాటిని ఇప్పుడు చట్టబద్ధంగా అమలు చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నది నిరంతరం బి.ఆర్.ఎస్ పార్టీని విమర్శించడం కోసం కాదు, మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం అని గుర్తుంచుకోవాలి. కేసీఆర్ నాయకత్వంలో గిరిజనులకు, బలహీన వర్గాల రైతులకు అధికారికంగా సర్వే చేసి, లాంగిట్యూడ్, లాటిట్యూడ్ పద్ధతిలో పట్టాలు ఇచ్చాం. కొత్తగూడ.గంగారం మండలంలో గిరిజన రైతులకు పట్టాలిచ్చాం. ఖజానాలో ఎస్టీ , ఎస్‌డిఎఫ్ నిధులు మూలుగుతున్నా మంత్రి సీతక్క ఇప్పటివరకు ఎందుకు సమీక్ష నిర్వహించలేదు అని అన్నారు. రైతులతో కరెంటు డీడీలు కట్టించుకోకుండా, వెంటనే ఉచితంగా కరెంటు లైన్లు మంజూరు చేయాలని, బడ్జెట్‌లో దీనికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన హెచ్చరించారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో గిరిజన రైతుల సమస్యలపై స్పష్టమైన ప్రతిపాదనలు చేయాలి. ఇప్పుడు జరగబోయే ఈ బడ్జెట్ సమావేశాల్లో గిరిజన రైతులకు ఉచిత విద్యుత్. సాగు నీటి నిధులపై నిర్ణయం తీసుకోకపోతే, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏమీ చేయలేదని స్పష్టమవుతుందన్నారు. ఈ సమావేశాల్లోనే సాగు భూములకు నిధులు కేటాయించి అమలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నామని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని పునర్విభజన జరిగిందని, వారి స్వార్థ ప్రయోజనాల కోసమే ఉమ్మడి కొత్తగూడ మండలాలను వారి నియోజకవర్గంలో కలుపుకున్నారని, ప్రజలు అసంపూర్తిగా ఉన్నారని, ప్రజల ఇష్టానుసారం ప్రకారమే నియోజకవర్గంలో కలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు, అధికార ప్రతినిధి నెహ్రూ, గజ్జి కొమురెల్లి. రమేష్ నాయక్, కిషన్ నాయక్, కాసర్ల సాంబయ్య, దూదిమెట్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత నియమాలు పాటించి..ప్రమాదాలను నివారించండి.

### రోడ్డు ప్రమాదాల నివారణ..ప్రతి ఒక్కరి బాధ్యత.

### ఎస్ఐ.నారబోయిన సంధ్య

**.ఏన్కూరు,మార్చి 28, ప్రభాత వార్త :**

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి..రోడ్డు ప్రమాదాలను నివా రించాలని ఎస్ఐ నారబోయిన సంధ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పో లీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్..అలైవ్ కార్యక్రమంలో భాగంగా..ఖ మ్మం కమిషనర్ రేట్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన ఏనుకూరులో జిల్లా పరిషత్ హైస్కూల్ ముందు రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు తీ సుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నారబోయిన సంధ్య మాట్లాడుతూ...గ్రామస్థాయిలో ట్రాఫి క్ నియమాలు..హెల్మెట్ తప్పనిసరి వాడకం..మద్యం సేవించి వాహనం నడ పకూడదనే అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివార ణకు..ప్రతి ఒక్కరూ భద్రత నియ మాలను కచ్చితంగా పాటించాలని ఆమె పిలుపునిచ్చారు. వాహనాలు నడిపే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆమె అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ మనందరి బాధ్యత అని అన్నారు. సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించవచ్చని..ప్రతి ఒక్కరూ హెల్మెంట్ కచ్చితంగా ధరించాలని..మద్యం తాగి అధిక వేగంతో వాహనాలను నడపరా దని ఆమె సూచించారు. అలాగే రోడ్డు దాటే సమయంలో రోడ్డుకి ఇరువైపులా చూసి..జాగ్రత్తగా దాటాలని ఆమె సూచించారు. చిన్న నిరక్ష్యం కూడా ప్రాణాం తకముగా మారుతుందని ఆమె హెచ్చరించారు. వాహనాలను వేగంగా నడప కుండా..నెమ్మదిగా మరియు నియంత్రణతో నడపాలని ఆమె తెలిపారు. ఇం టి నుంచి బయటకు వెళ్లిన ప్రతి వ్యక్తి..సురక్షితంగా తిరిగి ఇంటికి చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. వాహనాలు నడిపే వారు ఫోన్లో మాట్లాడుతూ..వాహనాలు నడపవద్దని ఆమె స్పష్టం చేశారు. ఇవన్నీ పాటిం చినప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అని ఆమె పేర్కొన్నారు. మహిళలు..చిన్నపిల్లలు ద్విచక్ర వాహనాలు నడపడం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు నడిపేందుకు అనుమతి ఇవ్వద్దని..వారి భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు. రోడ్డు భద్రత అనేది.. వ్యక్తిగత బాధ్యతగా భావించి..ప్రతి ఒక్కరు నియమాలు పాటిస్తే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. రోడ్డు ప్రమాదాలను..ప్రమాద మరణాలను నివారించడం కోసం ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు. విద్యార్థులు రోడ్డు భద్రత పట్ల..ప్రమాదాల నివారణ పట్ల..చుట్టు పక్క ల వారిని..తల్లిదండ్రులను చైతన్యవంతం చేయాలని ఆమె కోరారు. రోడ్డు ప్రమాదాలతో జరిగే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు, పాల్గొన్నారు.



## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఉత్సవ కమిటి అధ్యక్షులుగా డాక్టర్ బాబురావు

**కొణిజర్ల మార్చి 28 ప్రభాత వార్త :**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత విశ్వజ్ఞాని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ ఎంపీ బాబురావుని మంగళవారం నియమించారు. ఖమ్మం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో జరిగిన ఉత్సవ కమిటీ సన్నాహక సమావేశంలో బాబురావుని జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ వచ్చే ఏప్రిల్ నెల 14 న తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేటటువంటి డాక్టర్ అంబేద్కర్ మహనీయుని యొక్క వేడుకల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు అత్యధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను జయప్రదం చేయాలని



వారు విజ్ఞప్తి చేశారు. ఈ ఉత్సవాలకు ఉన్నత ప్రజాప్రతినిధులు జిల్లా ఉన్నత అధికారులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఈ దేశంలో ప్రజలకు ఎన్నో హక్కులు కల్పించి స్వేచ్ఛ స్వాతంత్రంతో హక్కులతో జీవించే మహత్తర భాగ్యం కల్పించి రాజ్యాంగాన్ని రచించిన మహా జ్ఞాని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వేడుకలను ఎంతో ఘనంగా జరిపేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని చెప్పారు. మహోన్నత త్యాగశీలి భారతదేశంతో పాటు ప్రపంచాలు గర్వించదగినటువంటి మహోన్నత త్యాగమూర్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వేడుకల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని వారి వేడుకలను జయప్రదం చేయాలని అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో గ్రామాల్లో మండలాల్లో నియోజకవర్గాల్లో పట్టణాల్లో జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించాలని బాబురావు విజ్ఞాపన చేశారు. తమకు ఉత్సవ కమిటీకి ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియామకం కావటానికి సహకరించినటువంటి జిల్లా ఉన్నత అధికారులకు, కుల సంఘాల నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**గంగారం మర్చి 28,ప్రభాతవార్త**

మండలం లోని ఫోనుగొండ్ల గ్రామానికి చెందిన పెనుక నాగమ్మ కు మంజూరైనా, సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం చెక్కును శనివారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అద్వర్యం లో పంపిణి చేసారు మంత్రి సీతక్క చోరువతో నాగమ్మ కు సిఎంఆర్ఎఫ్ నుండి 24000లు మంజూరు అయ్యాయి అని తెలిపారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి సువర్ణపాక సరోజన జగ్గారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెనుక పురుషోత్తం, మాజీ సర్పంచ్ చేరుకుల సారలక్ష్మి కాంతారావు తదితరులు పాల్గొన్నారు

## అగ్నికి హావుతైన 9 ఎకరాల పామాయిల్ తోట

**కొత్తగూడ మార్చి 28 ప్రభాత వార్త :**

చేతికి అవచ్చిన తొమ్మిది ఎకరాల పామాయిల్ తోట అగ్నికి హావుతైపోయిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. రైతు భూపతి తిరుపతి తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఎంపీడీఓ కార్యాలయం మరియు రైతు వేదికకు అతి సమీపంలో ఉన్న పామాయిల్ తోటలో అగ్నిప్రమాదం సంభవించడంతో పామాయిల్ తోటలో ప్రమాదవశాత్తు ఎరుగడి పడటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. తోటలో మంటలు ఎగిసిపడటంతో చెట్లతో పాటు, లక్షల రూపాయల విలువ చేసే డ్రిప్ పైపులు, వ్యవసాయానికి వాడే 100 పైపులు పూర్తిగా కాలిపోవడంతో సుమారు 11 లక్షలు నష్టం జరిగిందని కన్నీరు పెట్టుకున్నాడు. ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని ఆవేదన వ్యక్తం చేశాడు.

## కార్యకర్తలకు భరోసా గా పెద్ది సుదర్శన్ రెడ్డి

**కొత్తగూడ మార్చి 28 ప్రభాతవార్త :**

మండలం లో విస్తృత పర్యటన చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మండలం పొగుళ్లపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమ్మనబోయిన మల్లయ్య జీవిత సహచరి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి పరామర్శించి ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఓటాయి గ్రామానికి చెందిన స్వేరో చింత సదానందం తల్లి చనిపోవడం తో వారి కుటుంబానికి పరామర్శించారు. మండల కేంద్రం లోని గాంధీనగర్ లోని దారం సమ్మయ్య కుమారుడు అఖిల్ మృతి చెందడం తో వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కొత్తగూడ అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు యాదవ్, గంగారం మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, జిల్లా నాయకులు ఈసం సమ్మయ్య, పిఎసిఎస్ మాజీ చైర్మన్ దేశిడి శ్రీనివాసరెడ్డి, అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్, కాసర్ల సాంబయ్య, అజ్మీర రమేష్ నాయక్, జి కే యాదవ్, బానోత్ కిషన్, అజ్మీర రవి, గూడూరు రామచందర్, గజ్జి రామన్న, జిమ్మిడి శ్రీను, కాడబోయిన యాకన్న, గాదరి రాంబాబు, తదితరులు పాలుగోన్నారు.

# మతి స్థిమితం లేని ఇరువురు అన్నం ఫౌండేషన్‌కు తరలింపు

**ఖమ్మం అర్బన్, మార్చి28(ప్రభాతవార్త):**



మతి స్థిమితం లేని ఇరువురుని అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అన్నం ఫౌండేషన్ తరలించారు. వివరాలలోకి వెలితే ఖమ్మం నగరం అర్బన్ పోలీస్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్ దగ్గరలో రాత్రిపూట రోడ్ల మీద తిరుగుతూ



ప్రజలని భయభ్రాంతులను చేస్తుండగా ప్రజలు డయల్ 100 కాల్ చేయగా అర్బన్ పోలీస్, బి డబ్ల్యు ఓ వేల్పుల. విజేత గ సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సదరు మతిస్థిమితం లేని వ్యక్తి, కల్లూరు ఆర్డిఓ ఆఫీస్ దగ్గర అచేతన స్థితిలో మాసిన బట్టలతో ఏమి చెప్పలేని స్థితిలో ఉన్నాడని డి డబ్ల్యు ఓ వేల్పుల విజేత సమాచారం మేరకు కల్లూరు కల్లూరు వెళ్లి కల్లూరు పోలీసుల సమక్షంలో సదరు మతిస్థిమితం లేని వ్యక్తిని కల్లూరి నుండి ఖమ్మంలోని అన్నం ఫౌండేషన్ కి తరలించారు. ఈ ఇద్దరికీ సపర్యాలు చేసి వైద్యం చేయించారు. కోలుకున్న తర్వాత కుటుంబాల ఆచూకీ కనుగొని అప్పగిస్తమన్నారు.

# పొదిల రవి కుమార్‌కి మంత్రి తుమ్మల పరామర్శ

**ఖమ్మం అర్బన్, మార్చి 28(ప్రభాతవార్త):**

సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొదిల రవి కుమార్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం పరామర్శించారు. ఇటీవల కాలం పొదిల రవికుమార్ మాతృమూర్తి ముదిగొండ మండలం ఖానాపురం మాజీ సర్పంచ్ శ్రీమతి పొదిల విజయలక్ష్మి మ్మ అనారోగ్య కారణాలతో చనిపోయారు.. ఆ సమయంలో అందుబాటులో లేని కారణంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు రాలేకపోయారు..నేడు ఖమ్మం చర్చి కాంపౌండ్ నందు ఉన్న పొదిల రవికుమార్ ఇంటికి వెళ్ళి వారి మాతృమూర్తి చిత్రపటానికి నివాళులు అర్పించిన గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు..అనంతరం వారి తండ్రి పొదిల దేవేంద్రనాథ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం



చెప్పారు..వారివెంట రాష్ట్ర గిడ్డంగులు చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ వడ్డేబోయిన నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, మిక్కిలినేని నరేందర్, స్థానిక కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకట్, చౌడెం నరసింహారావు , వెన్న పండు, జి వి వి ఎల్ నరసింహారావు, వాకాటి రమేష్, తిరుమలశెట్టి జయప్రకాశ్ మరియు గోకుల్ తదితరులు ఉన్నారు.

# మణుగూరు ప్రభుత్వ ఏరియా అస్పత్రిని సందర్శించిన ఎంపీ బలరాం నాయక్

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 28:**



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శనివారం మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ సందర్శించి పరిశీలించారు. అస్పత్రి లో రోగుల తో మాట్లాడి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా



మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ కు ఫోన్ చేసి ప్రధానంగా అస్పత్రిలో ఎమ్మారై, సిటీ స్కాన్ , మరుగుదొడ్ల కొరకు సిఎస్ఆర్ నిధులు వెచ్చించి ఆసుపత్రిలో ఏర్పాటు చేయాలని సింగరేణి జిఎం సూచించారు. అవసరమైతే సింగరేణి సిఎండికి ప్రపోజల్స్ పెట్టాలని, తాను కూడా మాట్లాడతానని అన్నారు. అనంతరం ఆసుపత్రికి మోలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ అస్పత్రి డాక్టర్ గౌరీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 13వ శతాబ్దం నాటి నాణేల కలకలం

**- భద్రంగా భద్రపరుచుకున్న ఆచూకీదారులు**

**- తవ్వితే తెలిసేది చాలా చరిత్ర**

**- జెసిబి యజమానులు ట్రాక్టర్ యజమానుల వద్ద భద్రపరిచిన ఈ నాణేలు**



**అశ్వాపురం ప్రభాతవార్త. మార్చి 28:**

అశ్వాపురం మండలంలోని ప్రసిద్ధిగాంచిన కాకతీయులు ఏలిన ఈ ప్రాంతంలో వారు నిర్మించినటువంటి వారి రాజ్యంలో పేరు మోసిన, నేటికీ వారి చరిత్రలో నిలిచిన తుమ్మలచెరువు ఆయకట్టు ప్రాంతం బిజీ కొత్తూరు లో 13వ శతాబ్దం నాటి రాగి నాణేలు తవ్వకాల్లో బయటపడ్డాయని మండల వ్యాప్తంగా కలకలం రేగుతుంది. వివరాల్లోకి వెళితే గడచిన రెండు రోజుల కిందట ఒక జెసిబి యజమాని ట్రాక్టర్లకు మట్టి లోడింగ్ చేస్తున్న సందర్భంగా ఆ జెసిబి బకెట్లో ఒక కుండ ఇరికి అది పగిలిపోయి దానిలో ఉన్న రాగి నాణేలు చెల్లాచెదురుగా పడిపోవడంతో ఆ ప్రాంతంలో ఆ జెసిబి డ్రైవర్ యాజమాన్యంతో పాటు ఆ జెసిబి కింద మట్టి తోలుతున్నటువంటి ట్రాక్టర్ల డ్రైవర్లు వాటిని గుట్టు చప్పుడు కాకుండా గుప్తనిధులు దొరికిన చందంగా ఎత్తుకొని వెళ్లారు. ఇవి రాగి నాణాలు మాత్రమేనా, ఇవి మాత్రమే దొరికినాయా...ఇంకా ఏమైనా దొరికినవి ఉన్నాయా అనేది కూడా అంతుచిక్కని వ్యవహారం. ఈ విషయం తెలిసిన కొంతమంది గ్రామ ప్రజలు వాటి వివరాలు సేకరించి వాటినీ ఏఐ పరిజ్ఞానం ఉపయోగించి వివరాలు చూడగా అవి 13వ శతాబ్దం 15వ శతాబ్దం నకు సంబంధించిన రాగి నాణేలు గా గుర్తించారు. గుట్టు చప్పుడు కాకుండా దాగిన ఈ విషయం ప్రభాతవార్త చేతికి చిక్కింది. అశ్వాపురం మండల వ్యాప్తంగా దీనిపై చాలా వదంతులు ఏర్పడ్డాయి. ఈ మాత్రమే దొరికాయా దేనితోపాటు ఇంకేమైనా గుప్తనిధులు దొరికాయా అనే సంకోచం కూడా మండల ప్రజల్లో లేకపోలేదు. పురావస్తు శాఖ నిబంధనలను ప్రకారం ఏదైనా శతాబ్ద కాలం నాటి వస్తువులు ఏవైనా దొరికినా కానీ వాటిని వారికి అప్పగించాలి. కానీ ఈ వ్యక్తులు దొరికినంత దోచుకొని దీనిని ఏమి చేయాలో అర్థం కాకుండా వారిలో వారు తగువ పెట్టుకుంటున్నట్టు సమాచారం. అసలు ఇవి ఏమిటి. ఎక్కడ నుండి వచ్చాయి. ఇవి ఏ శతాబ్దం కాలం నాటివి అనేది సంబంధిత శాఖ అధికారులు దృష్టిపెడితే ఈ ప్రాంతంలో మరింత సంపద బయటపడే అవకాశం ఉంది సమాజానికి ఆ దశాబ్దాల నాటి చరిత్ర తెలిసే అవకాశం ఉంది. ఈ విషయం పురావస్తు శాఖ అధికారులకు సంబంధిత శాఖల అధికారులకు తెలిసిందా, తెలిసినాకానీ స్పందించడం లేదా.. పురావస్తు శాఖ అధికారుల, సంబంధిత శాఖల అధికారుల మోనం లో అంతర్యం ఏమిటి. ఏది ఏమైనా చరిత్రకు సంబంధించిన అంశాలు ప్రభుత్వం దృష్టి పెట్టి, ఏదైతే పురావస్తు సంపద దొరికిందో దానిని ప్రభుత్వం సేకరించి వాటి వివరాలు సమాజానికి తెలపాలని ఈ దిశగా ప్రభుత్వం పురావస్తు శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు దృష్టి పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# త్రివేణి పాఠశాలలో ఎర్త్ అవర్ అవగాహన కార్యక్రమం

**పాల్వంచ టౌన్, మార్చి 28(ప్రభాతవార్త):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్‌లో గల త్రివేణి పాఠశాలలో ఎర్త్ అవర్ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిత్య జీవితంలో వినియోగించే విద్యుత్తును కొంతసేపు ఆపడం ద్వారా దాని సద్వినియోగం ఎలా చేసుకోవాలో విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి ఎర్త్ అవర్‌కు మద్దతుగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 44వ వార్డు కార్పొరేటర్ వీసంశెట్టి విశ్వేశ్వరరావు హాజరై, విద్యార్థులకు ఎర్త్ అవర్ ప్రాముఖ్యతపై మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సీఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ విద్యుత్ వినియోగం, అధిక ఉష్ణ నియంత్రణపై విశ్లేషణ చేసి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈ. రామ్మూర్తి, కిడ్స్ ఇన్‌చార్జ్ జి. కవితతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని క్రీడా పాఠశాలలో స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ నిర్వహణ

**పాల్వంచ రూరల్, మార్చి 28,(ప్రభాతవార్త):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో శనివారం స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం ఐదో తరగతి విద్యార్థులకు ఎంపిక పరీక్షలు నిర్వహించారు. ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఏఎస్, డిప్యూటీ డైరెక్టర్ అశోక్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ఎంపికల్లో భాగంగా విద్యార్థులకు 9 రకాల బ్యాటరీ టెస్టులు, శారీరక దారుఢ్య పరీక్షలు నిర్వహించారు. తుది ఎంపిక కార్యక్రమాన్ని సహాయ గిరిజన సంక్షేమ అధికారి ఎస్. చంద్రమోహన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఎంపికలలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నుండి నాలుగో తరగతి చదువుతున్న మొత్తం 105 మంది గిరిజన బాలురు పాల్గొన్నారు. ఈ నెలలో నిర్వహించిన ఫ్రీ టెస్ట్‌లో ఎంపికైన విద్యార్థులను 1:2 నిష్పత్తిలో తుది పరీక్షలకు పిలిచారు. మార్చి నెల చివరికల్లా ఎంపికైన విద్యార్థులకు ఐదో తరగతిలో ప్రవేశాలు కల్పించనున్నట్లు ట్రైబల్ వెల్ఫేర్ ఉమ్మడి జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ బొల్లి గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ క్రీడల అధికారులు వెంకటనారాయణ, నాగేశ్వరరావు, శంకర్ (ఖమ్మం), పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. చందు, పీడీ బాలసుబ్రహ్మణ్యం, శ్రీనగేష్, రామారావు, రమేష్, మోతిలాల్, హత్తిరామ్, పీఈటీలు రాంబాబు, అంజయ్య, ముత్తయ్య, సంపత్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. అలాగే పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బాలు, సిబ్బంది శంకర్, ఇంగ్లీష్ బాలు నాయక్, భగవాన్ దాస్, కోటేశ్వరరావు, తదితరులు హాజరయ్యారు.

# మరమ్మత్తు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**కల్లూరు, మార్చి 28, ప్రభాతవార్త:**

మిషన్ భగీరథ గూడూరు వాటర్ ఫిల్టర్ నందు జరుగుతున్న మరమ్మత్తు పనులను శనివారం కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్స్ కృష్ణం శెట్టి లక్ష్మి కొండలు, ఉబ్బన రాంబాబు పరిశీలించారు. ఈరోజు సాయంత్రం వరకు నీటిని విడుదల చేస్తాయని తెలియజేసిన డి ఈ హరి తెలిపారు.

## సేఫ్టీ ఉత్సవాల్లో పాల్గొన్న కార్మికులకు గిఫ్టుల పంపిణీ

పాల్వంచ టౌన్,మార్చి 28(ప్రభాతవార్త):

కోల్ ప్లాంట్‌లో నిర్వహించిన సేఫ్టీ ఉత్సవాల సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా గిఫ్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కోల్ ప్లాంట్ డీఈ సునీల్,ఏడి శశి కుమార్ ఆధ్వర్యంలో సేఫ్టీ డీఈలు,ఏడీలు,ఏఈలు కలిసి కార్మికులను ప్రోత్సహించారు. సేఫ్టీ ఉత్సవాల్లో భాగంగా దాదాపు 150 మంది వర్క్‌షాప్ (వైదం స్టాఫ్), ఆర్టిజన్స్‌కు గిఫ్టులు పంపిణీ చేశారు. సేఫ్టీ నిబంధనలు పాటించడం, పనిలో జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో కోల్ ప్లాంట్‌కు చెందిన డీఈలు, ఏడీలు,ఏఈలు పాల్గొని కార్మికులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమం సాఫీగా సాగి ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు

పాల్వంచ టౌన్,మార్చి 28(ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కేశవాపురం–జగన్నాథపురం గ్రామంలో ఉన్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)ను శనివారం దేవాదాయధర్మాదాయ శాఖ కమీషనర్ హనుమంతరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి



ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు,అర్చకులు ఆశీర్వచనాలతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాన్ని అందజేశారు. అలాగే దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉప కమీషనర్ సునిత,ఖమ్మం జిల్లా సహాయ కమీషనర్ మరియు మేడారం కార్యనిర్వహణాధికారి ఎం. వీరస్వామి,సహాయ కమీషనర్ శ్రీమతి ఎ. సులోచన కుటుంబ సమేతంగా దేవస్థానాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి కూడా వేదపండితులు ఆశీర్వచనాలు అందించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, ధర్మకర్తల మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చెవుగాని పాపారావు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరియాలో ఉన్న సమస్యలపై హెడ్ ఆఫీస్ ఎదుట నిరసన దీక్ష

రుద్రంపూర్, మార్చి 28 ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో ఉన్న ఉద్యోగుల సమస్యలపై ఒక్కరోజు నిరసన దీక్ష హెడ్ ఆఫీస్ ఎదుట శనివారం రోజున కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఐఎన్టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, రాష్ట్ర కాంగ్రెస్ డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, కోనేరు సత్యనారాయణ (చిన్ని), బాలశౌరి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పాల్గొని,కొత్తగూడెం ఏరియా లో ఉన్న సమస్యలపై ఒకరోజు నిరసన వ్యక్తం చేస్తున్న సందర్భంగా ఐఎన్టియుసి నాయకులకు సంఘీభావం తెలియజేశారు. ముఖ్యంగా కొత్తగూడెం ఏరియాలో సర్ ఫేస్ లో ఉన్న ఖాళీలను ముందుగా అండర్ గ్రౌండ్ లో పనిచేసే జనరల్ అసిస్టెంట్లకు ప్రాధాన్యత ఇచ్చి తద్వారా సర్ఫేస్ లో ఉన్న జనరల్ అసిస్టెంట్ల తో భర్తీ చేయాలి, పి.వి.కే. అండర్ గ్రౌండ్ మైన్ నందు సర్ఫేస్ లో యాక్టింగ్ చేస్తున్న అండర్ గ్రౌండ్ ఉద్యోగులతోనే ఖాళీలను భర్తీ చేయాలి, సత్తుపల్లి జె.వి.ర్,ఓ.సి. పి, కిష్టారం ఓపెన్ కాస్ట్, జేవియర్ సి.హెచ్.పి,లలో డిప్యుటేషన్ పై వెళ్లిన ఉద్యోగులను కొత్తగూడెం ఏరియా వి.కె,కోల్ మైన్స్ కు తీసుకొచ్చే విధంగా చూడాలి,వి.కె కోల్ మైన్స్ లో



బొగ్గు తీసే పనులను సింగరేణి పర్మినెంట్ ఉద్యోగులతోనే ఉత్పత్తి చేయించాలి, కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, డిపార్ట్మెంట్స్, ఓ.సి.పి లలో అవసరమైన మ్యాన్ పవర్ ను, టెక్నీషియన్స్, ఫిటర్స్, ఎలక్ట్రీషన్స్, క్లర్క్స్ స్టాఫ్ ను, సూపర్ వైజర్ స్టాఫ్ ను ఇతర డెసిగ్నేషన్లను భర్తీ చేసే విధంగా చూడాలని,ఏ ఏరియా వాళ్లకి ఆ ఏరియాలోనే అప్రెంటిషిప్ ఇచ్చే విధంగా చూడాలని, డి.ఎల్.ఆర్ (కాంట్రాక్ట్) కార్మికులకు సమాన పనికి సమాన వేతనం (కనీసం 26 వేల పైన) ఇచ్చే విధంగా చూడాలని వారు పేర్కొన్నారు, జిఎం పర్సనల్ కవిత నాయుడుకి ఐఎన్టియూసీ యూనియన్ ద్వారా మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, చీకటి కార్తీక్, మండే విరహనుమంతు, చింతలపూడి రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు రావి రాంబాబు, స్వప్న శంకర్, ఆకునూరి సుప్రియ, హరిహరన్, కే.కే శ్రీనివాస్, ఆన్తోటి పాల్, శాంతాదేవి, పాల్గొని సంఘీభావం తెలిపారు, ఒక్కరోజు నిరసన దీక్షలో పాల్గొన్న నాయకులు అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరరావు, సెంట్రల్ మరియు బ్రాంచ్ కార్యదర్శిలు సకినాల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, విప్లవ కుమార్, మెంగాని అశోక్, ఏం కొమరయ్య, ట్రెజరర్ భీముడు,రాజేశ్వర జీదుల, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాషా, ఈ మోహన్ రెడ్డి, డి శంకర్ బాబు,కే. నటరాజ్, సిహెచ్ సాగర్, మల్లికార్జున్, డి.శంకర్ బాబు, అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ భాను కమల్, కే కుమార్, భరత్, వై శంకర్, నాయకులు జల్లి కిరణ్, లగ్గాలా అజైయ్, చిరంజీవి, ఎండి సవిర్, బషీర్, కే నాగేశ్వరరావు కట్ట నరసింహ, ఎర్రబెల్లి ఈశ్వర్, రమేష్, బండి సాయి పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 7866 కేసులు పరిష్కారం...

– జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

**కొత్తగూడెం లీగల్, మార్చి 28 ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో మొత్తం 7866 కేసులు పరిష్కారం అయ్యాయి. అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తెలిపారు.

***– జిల్లా వ్యాప్తంగా పరిష్కారమైన కేసుల వివరాలు..***

**కొత్తగూడెం కోర్ట్‌లో...**

సివిల్ కేసులు – 21

13 మోటార్ వాహన ప్రమాద కేసులల లో 1, 34,85,000 రూపాయలకు పరిష్కారం అయింది.

క్రిమినల్ కేసులు 4814

పిఎల్ సి కేసులు : బ్యాంకు,టెలిఫోన్, సైబర్ క్రైమ్ కేసులు: 219

మొత్తం పరిష్కారమైన కేసులు : 5054

**ఇల్లందు కోర్ట్‌లో**

సివిల్ కేసులు – 11

క్రిమినల్ కేసులు – 634

బ్యాంకు ,టెలిఫోన్ , ప్రామిసరి నోట్ కేసులు 152

మొత్తం పరిష్కారమైన కేసులు : 797

**భద్రాచలం కోర్ట్‌లో**

క్రిమినల్ కేసులు – 1626

బ్యాంకు, టెలిఫోన్ పిఎల్‌సి కేసులు – 103

మొత్తం పరిష్కారమైన కేసులు : 1729

**మణుగూరు**

క్రిమినల్ కేసులు – 286

మొత్తం పరిష్కారమైన కేసులు : 286

## ఘనంగా గ్రంథాలయ సభ్యత్వ నమోదు కార్యక్రమం

పాల్వంచ టౌన్,మార్చి 28(ప్రభాతవార్త):



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ‘ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక్త కార్యక్రమంలో భాగంగా శనివారం పాల్వంచ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ సభ్యత్వ నమోదు కార్యక్రమం,గ్రంథాలయ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ముఖ్య అతిథిగా హాజరై సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా 1వ వార్డు కౌన్సిలర్ సీరం సుగుణ,స్టార్ చిల్డ్రన్ హై స్కూల్ కరస్పాండెంట్ జి. భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులు,నిరుద్యోగులు గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకుని తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం వార్డు కౌన్సిలర్ సీరం సుగుణ,లైబ్రేరియన్ కే. మధుబాబును చైర్మన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు,స్టార్ చిల్డ్రన్ హై స్కూల్ విద్యార్థులు,డాక్టర్ జ్యోత్స్నతో పాటు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు...

సత్తుపల్లి మార్చి 28 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు 2018 తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం గురించి శిక్షణ తరగతుల నిర్వహించారు. సత్తుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 10 గ్రామ పంచాయతీలకు చెందిన 104 మంది వార్డు సభ్యులకు ఈనెల 23 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించిన శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు, ఎంపీఓ జోష్ణ దేవి ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ శిక్షణ తరగతులుకు భుగ్గపాడు, నారాయణపురం, గ్రామ కార్యదర్శులు వేణుగోపాల్ సాయికుమార్లు, టిఓటిలుగా వ్యవహరించి వార్డు సభ్యులకు శిక్షణ కల్పించారు. ఈ శిక్షణా తరగతుల్లో 2018 పంచాయతీరాజ్ చట్టం, ఎంజిఎన్ఆర్ఇజిఎస్, గ్రామపంచాయతీలో ఆదాయ వ్యయాలు, సభలు, సమావేశాలు, గ్రామ సభల నిర్వహణ, ప్రభుత్వ పథకాలు, తదితర వాటిపై వార్డు సభ్యులకు శిక్షణ ఇవ్వటం జరిగింది. మొదటి విడత జరిగిన ఈ శిక్షణలో గంగారం, బేతుపల్లి, బుగ్గపాడు, చెరుకుపల్లి, గౌరి గూడెం, కాకర్లపల్లి, కిష్టారం, నారాయణపురం, కిష్టాపురం, కొత్తూరు, గ్రామ పంచాయతీలకు చెందిన వార్డుసభ్యులుహాజరయ్యారు. ఈ శిక్షణ కార్యక్రమాలకు ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న జాబిశెట్టి కుటుంబం

కల్లూరు, మార్చి 28, ప్రభాతవార్త:



శ్రీరామనవమి సందర్భంగా జాబిశెట్టి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణం ఘనంగా ప్రత్యేక పూజలతో నిర్వహించారు ఈ కార్యక్రమానికి జాబిశెట్టి స్నేహితులు, బంధువులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పుల్లయ్య బంజర స్వగ్రామం నందు అంగరంగ వైభవంగా జరిగిన ఈ సీతా రాముల కళ్యాణం లో తెనాలి వెళ్ళి సీతారాముల విగ్రహాలు తెచ్చి రాముల వారి కళ్యాణాన్ని తమ కుటుంబ సభ్యులతో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమలో జాబిశెట్టి శ్రీనివాసరావు దంపతులు, డాక్టర్ జాబిశెట్టి గౌతమ్ డాక్టర్ రేణుక దంపతులు, జాబిశెట్టి



కార్తీక్ దంపతుల చేతుల మీదుగా కళ్యాణం నిర్వహించారు గ్రామ ప్రజలు పాల్గొని సీతారాముల కళ్యాణాన్ని వీక్షి ంచి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్బంగా భక్తుల కోలాట నృత్యాల నడుమ పుల్లయ్య బంజరు పురవీధుల్లో శ్రీ కోదండ రాములవారిని ఘనంగా ఊరేగించారు.



## ఛలో అసెంబ్లిను జయప్రదం చేయండి

**- మాజీ సర్పంచ్‌ల ఛలో అసెంబ్లి**

**- ఏళ్ళ తరబడి బిల్లులు రాక సర్పంచ్‌ల ఉద్యమ బాట**

పెనుబల్లి, మార్చి 28, ప్రభాతవార్త:

మాజీ సర్పంచ్ లు తమ పెండింగ్ బిల్లుల కోసం ఈ నెల 30న జరిగే ఛలో అసెంబ్లి కార్యక్రమానికి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వియం. బంజర్ లోని కొప్పుల గోవిందరావు నివాసంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాజీ జట్పిటిసి చెక్కిలాల మోహన్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సాధారణ ఎన్నికలకు ముందు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చొరవతో మంజూరైన కోట్లాది రూపాయల పనులను గ్రామాల అభివృద్ధి కోసం నాటి సర్పంచ్ లు కోట్లాది రూ పాయలు ఖర్చు పెట్టి అభివృద్ధి పనులు పూర్తి చేయగా నేటికి ఆ బిల్లులు మంజూరు చేయలేదని, బిల్లుల మంజూరు విషయంలో ప్రస్తుత ప్రభుత్వం మాజీ సర్పంచ్ల పట్ల కక్షపూరిత పాత పక్ష ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. గ్రామాల అభివృద్దే ధ్యేయంగా సర్పంచ్ లు అభివృద్ధి పనులు పూర్తి చేసి, అప్పులపాలై సంవత్సరాలు గడుస్తున్నా బిల్లులు ఇవ్వకపోవడంతో వారి కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడ్డారన్నారు. అనేక మంది సర్పంచ్లు ఆర్థి క ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదన్నారు. దీంతో చేసేదీ లేక ఈ నెల 30న అసెంబ్లీ ముట్టడి చేపడుతున్నామని ఛలో అసెంబ్లిను జయప్రదం చేయాలని ఆయన మాజీ సర్పంచ్ లను కోరారు. పెనుబల్లి మండల మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మందడపు అశోక్ కుమార్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల విడుదల పట్ల ప్రభుత్వం



వ్యవహరిస్తున్న తీరు బాధాకరం అన్నారు. ప్రకటనలు చేసేదానికి, నిధులు విడుదల చేసే దానికి సంబంధం లేకుండా బిల్లులు మంజూరు చేస్తున్నామని ప్రజలకు చెబుతూ ప్రజలను తప్పు ద్రోవ పట్టిస్తున్నారని అన్నారు. కలెక్టర్ ఖాతాలో ఉండి అభివృద్ధి పనులు చేసే డిఎంఎల్ టి నిధులు బిల్లుల సైతం సంవత్సరాల తర బడి ఇవ్వకపోవడం దురదృష్టకరం అన్నారు. అధికార పార్టీ, మంత్రులు, శాసనసభ్యులు చెప్పిన వారికి బిల్లులు ఇవ్వడం అధికార యంత్రాంగానికి మాత్రం ఎంత వరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. మన ఊరి మన బడి పనులు పూర్తి చేసి నాలుగైదు సంవత్స రాలు అవుతున్నా బిల్లుల ఊసే లేకపోవడం హాస్యాస్పదం అన్నారు. ఈ నెల 30న జరిగే ఛలో అసెంబ్లీను జయప్రదం చేయాలని రాష్ట్రంలోని మాజీ సర్పంచ్ లందరూ ఏకమై ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేందుకు ఐక్యంగా ముందుకు రా వాలన్నారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మాజీ సర్పంచ్ తేజవాత్ తావూ నాయక్, బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ కొప్పుల గోవిందరావు, కోమటి ప్రసాద్, కొత్త కారాయిగూడెం ఉప సర్పంచ్ దొడ్డపనేని రవికుమార్, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.